RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY　　తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 79 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | గురువారం, సెప్టెంబర్,11, 2025 | పేజీలు : 8　వెల : రూ.4/-

MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 79 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Thursday, September,11, 2025 | PAGES : 8　RS : 4 /-



కాంగ్రెస్ పాలనలో..

## ఢిల్లీ యాత్రలు

### పదేపదే సిఎం రేవంత్, మంత్రుల ప్రదక్షిణలు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** కాంగ్రెస్ ఏరాష్ట్రంలో అధికారంలో ఉన్నా ఢిల్లీకి పర్యటనలు తప్పవు. ప్రతి చిన్న విషయానికిపదేపదే యాత్రలు చేయాల్సిందే. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తరవాత ఇప్పటికే పలుమార్లు సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి, మంత్రులు ఢిల్లీ యాత్రలు చేశారు. ఏ చిన్నపనయినా అధిష్టానం అనుమతి తప్పనిసరి.



భారత్-అమెరికా వాణిజ్య యుద్ధానికి

## తెర?

### త్వరలో ట్రంప్‌తో మాట్లాడతానన్న ప్రధాని మోదీ

- భారత్-అమెరికా వాణిజ్య చర్చల పునఃప్రారంభంపై ట్రంప్ పోస్టు
- అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్యలకు 'ఎక్స్'లో స్పందించిన ప్రధాని మోదీ
- చర్చలను వీలైనంత త్వరగా ముగించేందుకు ఇరు బృందాల కృషి
- భారత్, అమెరికా సహజ భాగస్వాములని మోదీ వ్యాఖ్య
- అధ్యక్షుడు ట్రంప్‌తో మాట్లాడేందుకు ఎదురుచూస్తున్నట్లు వెల్లడి

ఢిల్లీ,:భారత్, అమెరికా మధ్య కొంతకాలంగా నెలకొన్న వాణిజ్య ఉద్రిక్తతలకు తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి. ఇరు దేశాల మధ్య ఆగిపోయిన వాణిజ్య చర్చలు మళ్లీ ప్రారంభమైనట్లు ఇరు దేశాధినేతలు స్పష్టం చేశారు. ఈ చర్చలు వీలైనంత త్వరగా విజయవంతంగా ముగుస్తాయని భారత ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం విశ్వాసం వ్యక్తం చేశారు. త్వరలోనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మాట్లాడతానని ఆయన తెలిపారు. వాణిజ్య చర్చల పునరుద్ధరణపై డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియాలో చేసిన పోస్టుకు ప్రధాని మోదీ బదులిచ్చారు. "భారత్, అమెరికా సన్నిహిత మిత్ర దేశాలు, సహజ భాగస్వాములు. మన వాణిజ్య చర్చలు ఇరు దేశాల మధ్య భాగస్వామ్యంలోని అపరిమితమైన సామర్థ్యాన్ని వెలికితీసేందుకు మార్గం సుగమం చేస్తాయని నేను విశ్వసిస్తున్నాను. మాబృందాలు ఈ చర్చలను త్వరగా ముగించేందుకు కృషి చేస్తున్నాయి. నేను కూడా అధ్యక్షుడు ట్రంప్‌తో మాట్లాడాలని ఎదురుచూస్తున్నాను" అని మోదీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పేర్కొన్నారు. ఇరు దేశాల ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం కలిసి పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. అంతకు ముందు, భారత్‌తో వాణిజ్య చర్చలు తిరిగి ప్రారంభించామని డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. "రెండు దేశాల మధ్య వాణిజ్య అవరోధాలను తొలగించేందుకు చర్చలు కొనసాగుతున్నాయని చెప్పడానికి సంతోషిస్తున్నాను"



మీడియాతో మాట్లాడుతూ..

## కుప్పకూలిన స్వీడన్ మంత్రి

స్వీడన్:స్వీడన్ కు చెందిన ఆరోగ్యశాఖ మంత్రిఎలిసా బెట్ లాన్ మీడియాతో మాట్లాడుతూ.. ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. మంత్రిగా నియమించిన కొద్దిసేపటికే తన పోడియం వద్ద నిల్చుని ఉన్న ఆమె ఉన్నట్టుండి కిందపడిపోయారు. ఈ ఘటనతో అక్కడున్న వారంతా ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. సెప్టెంబర్ 9వ తేదీన స్వీడన్ ప్రధానమంత్రి ఉల్ఫ్ క్రిస్టర్సన్ విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలిసబెట్ లాన్ (48) ను ఆరోగ్య శాఖ మంత్రిగా ప్రకటించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతుండగా.. తన పోడియం వద్ద నిల్చుని ఉన్న లాన్ ఒక్కసారిగా కుప్పకూలి ముందుకు పడిపోయారు. అప్రమత్తమైన అధికారులు వెంటనే ఆమెకు సాయం చేశారు. అనంతరం ఆసుపత్రికి తీసుకెళ్లారు. రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గడం వల్లే ఆమె ఇలా స్పృహ కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతోంది.



## హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టాలి

**అత్యవసరంగా స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం**

**మెహిదీపట్నం వద్ద స్కైవాక్ ప్రాజెక్ట్**

**రాజీవ్ రహదారిలో ఔటర్ వరకు ఆరులేన్ల విస్తరణ**

**లంగర్‌హౌజ్‌లో గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణం**

**రాజ్‌నాథ్ సింగ్‌తో కీలక భేటీలో పలు ప్రాజెక్టులపై చర్చ**

**రక్షణశాఖ భూములు బదిలీ చేయాలని కోరిన సిఎం రేవంత్**

**చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళి**

న్యూఢిల్లీ : ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. కంటోన్మెంట్‌లో రహ దారి విస్తరణ, రక్షణశాఖ భూము ల బదలాయింపుపై చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, తెలంగాణలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన రక్షణ శాఖ భూములను బదలాయించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



జూబ్లీహిల్స్ నుంచే బిఆర్ఎస్

## జైత్రయాత్ర

### సమీక్షా సమావేశంలో కెటిఆర్ వెల్లడి

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ మొదటి వారంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఉంటుందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి జైత్రయాత్ర మళ్లీ ప్రారంభం కావాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీ-ఆర్ మాట్లాడుతూ.. మాగంటి సునీతకు అందరి ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారీ మెజార్టీతో పార్టీని గెలిపించడమే గోపీనాథ్‌కు సరైన నివాళి అని పేర్కొన్నారు. ఓటు-కు రూ.5 వేలు పంచితే గెలుస్తామని కాంగ్రెస్ నేతలు అనుకుంటు-న్నారని ఎద్దేవా చేశారు.



## నేడు మంథని, ముత్తారం మండలాలలో పర్యటించనున్న ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు

### -పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్న మంత్రి

**మంథని,తెలంగాణ దిశ :** మంథని నియోజకవర్గంలోని పెద్దపల్లి జిల్లా మంథని, ముత్తారం మండలాలలో రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గురువారం పర్యటించనున్నారు. రెండు మండలాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించి ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. మంథని పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయం మంత్రి పర్యటన వివరాలను విడుదల చేసింది. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. గురువారం ఉదయం 9-30 నిమిషాలకు మంథని పట్టణంలోని శ్రీపాద కాలనీ వద్ద 80 లక్షలతో నిర్మించబోతున్న నూతన (ఎస్పిఎం) ట్రాన్స్ఫార్మర్స్ రిపేర్ సెంటర్ కు మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నారు.



పదునెక్కుతున్న హైడ్రా

## కోరలు

### ఆక్రమణదారుల్లో గుబులు

**హైదరాబాద్, తెలంగాణ దిశ :** రాష్ట్రంలో హైడ్రా దూసుకుపోతోంది. ఎక్కడా వెనకడుగు వేయడం లేదు. ఎన్ని విమర్శలు వచ్చినా పట్టించుకోవడం లేదు. ఇప్పటివరకు చేసింది కొంతే అయినా.. హైడ్రా పనితీరుకు ప్రజల్లో మంచి పేరు వస్తోంది. ఆక్రమణలు కూల్చాల్సిందేనని అంటున్నారు. రాజకీయనేతలు, రియల్టర్ల ఆక్రమణలు తొలుత కూల్చాలని కోరుకుంటున్నారు. నాలాలను ఆక్రమించిన వారు ఎవరైనా ఊరుకోవద్దని ప్రజలు సూచిస్తున్నారు. ఇప్పటికే వందల కోట్ల విలువైన ఆస్తును హైడ్రా స్వాధీనం చేసుకుంది. పార్కులను మింగిన వారి నుంచి భూములను లాక్కుంది. జంటనగరాల్లో హైడ్రా వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి. ఈ క్రమంలో మూసీ డెవలప్‌మెంట్ కోసం సిఎం రేవంత్ దృష్టి సారించారు. ఇందుకు అనుగుణంగా మూసీ ఆక్రమణలపై హైడ్రా దృష్టి పెడుతుందని అంటున్నారు. మూసి ఆక్రమణల తొలగింపు హైడ్రా తదుపరి టార్గెట్‌గా ఉంది. మూసి వైపుకు హైడ్రా బుల్డోజర్లు దూసుకెళ్లనున్నాయి. మూసిలో ఇళ్లను నిర్మించిన వారిపై చర్యలకు హైడ్రా సిద్ధమైంది. మూసి ఆక్రమణల తొలగించేందుకు రంగం సిద్ధమైంది. గత 15 ఏళ్ళలో మూసి ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలు భారీగా వెలిశాయి. ఇప్పటికే చాదర్‌ఘాట్, మూసారాంబాగ్ మూసి ఆక్రమణలకు పాల్పడ్డ వారికి నోటీసులు జారీ అయ్యాయి.



ఆర్మీ గుప్పట్లోకి నేపాల్

## పాలన

**రాజ్యాంగాన్ని తిరగరాయాలంటున్న జెన్ జడ్**

**సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం చేసిన భారత్**

**ఖాట్మండ్,:** హిమాలయ హిందూ దేశం ఆర్మీ చేతుల్లోకి వెళ్లింది. ఆర్మీ కంట్రోల్ చేసేందుకు అధికారాన్ని తన చేతుల్లోకి తీసుకుంది. జెన్-జడ్ ఆగ్రహంతో అల్లకల్లోలమైన నేపాల్‌లో పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చేందుకు ఆ దేశ ఆర్మీ రంగంలోకి దిగింది. కర్ఫ్యూ ప్రకటించింది. మరోవైపు, నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్నిరసనకారుల బృందంతో సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో యువ ఆందోళనకారులు తమ డిమాండ్లను వెల్లడించారు. రాజ్యాంగాన్ని తిరిగిరాయాలని డిమాండ్ చేశారు. ఈ యువతరంగం నేపాల్ పాలనలో సమూల మార్పులు ఆశిస్తోంది. దానికి తగ్గట్టుగా కొన్ని డిమాండ్లను ముందుంచింది. ఈ ఉద్యమం ఒక పార్టీ, ఒక వ్యక్తి కోసం కాదు. మొత్తం ఒక జనరేషన్, దేశ భవిష్యత్తు కోసం. కొత్త రాజకీయ వ్యవస్థ ఆధారంగానే శాంతి నెలకొంటుంది.

# ధైర్య సాహసాలకు, త్యాగానికి కొదువ లేని కులాలు సంచార జాతులు

## - మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్







**హైదరాబాద్, సెప్టెంబర్ 10, (తెలంగాణ దిశ)** :ధైర్యానికి సాహసానికి త్యాగానికి కొదువ లేని కులాలు సంచార జాతులని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈతల రాజేందర్ అన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల సంఘం ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో జరిగిన సంచార విముక్త జాతుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ అనేక సందర్భాలలో ఇక్కడ ఉన్న సంచార జాతుల వారిని ఎన్నోసార్లు కలిశానని అన్నారు. 2002 లో నా రాజకీయ ప్రస్థానం మొదలైనప్పుడు ఇక్కడ ఉన్న వారిని చాలామందిని కలిశారని గుర్తు చేసుకున్నారు. సకల జనుల సమ్మెలో చిన్న చిన్న కులాలు ఎక్కువ ఐక్యంగా సమావేశాలు పెట్టుకున్నట్లు తెలిపారు. తన కాన్ఫరెన్స్ హాల్ ను సంచార జాతులకు అంకితం చేసి అన్ని మీటింగులు పెట్టుకొనే ఏర్పాటు చేశానన్నారు. ఇప్పటికీ కులం గుర్తింపు లేని జాతులు ఉండడం ఏంటని కొట్లాడి.. కుల సర్టిఫికెట్లు ఇప్పించానన్నారు. 40 రోజుల పాటు అసెంబ్లీ హాల్ నంబర్ వన్ లో అన్ని కులాలతో సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. వారి బాధలు అన్నీ రాసుకొని%ా% రాష్ట్రంలో ఉన్న బీసీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరితో బీసీ కాంక్లేవ్ పెట్టానన్నారు. సంచార జాతుల బ్రతుకులు మార్చాల్సిన భాద్యత మనపై ఉందని అన్నారు. అక్కడి నుండి వచ్చినవే 250 రెసిడెన్షియల్ స్కూల్స్, కుల సంఘాల భవనాలు, రూ.50 వేల నుండి 10 లక్షల వరకు ప్రభుత్వ గ్యారెంటీతో రుణాల మంజూరు చేయించామన్నారు. తెలంగాణాలో చైతన్యానికి కొదవలేదని, కానీ ఎక్కడో లోపం ఉందన్నారు. దీనిని సరిచేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. లేకపోతే ఇంకెన్నాళ్లయినా మన బ్రతుకులు మారవన్నారు. నీ జాతి చరిత్ర నువ్వే రాసుకోవాలి. పాలకులు మీ మీద ప్రేమతో సమస్యలు తీర్చరు. మన ఓట్ల మీద ప్రేమతో చేస్తారని అన్నారు. ఆకలి దుఃఖం తెలిసిన వాడిగా పనిచేసానని, సోషల్ వెల్ఫేర్ స్కూల్స్ పురుగుల అన్నం తిన్నావాడిని కాబట్టే సన్నబియ్యం పథకం తీసుకువచ్చానని గుర్తు చేశారు. అనగారిన వర్గాలు, ఆత్మగౌరవం కోల్పోతున్న జాతుల కోసం మన పోరాటం ఆపవద్దన్నారు. మనం అడుక్కునే దగ్గర కాదు కొట్లాడి సాధించుకొనే దశకు రావాలన్నారు. ఏ పదవిలో ఉన్నాం అని కాదు మన జాతి కోసం ఏం చేసాం అనేది ముఖ్యమని తెలిపారు.

# శేరిలింగంపల్లిలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 10, (తెలంగాణ దిశ)** : వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ శేరిలింగంపల్లి విలేజ్ డెవలప్ మెంట్ కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకులు కొంగరి కృష్ణ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, కొంగు నడుము చుట్టి, చేత కొడవలి పట్టి, దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ అని ఆమె సేవలను కొనియాడారు. దొరల పాలనకు వ్యతిరేకంగా, తెలంగాణ సాయుధ పోరాటానికి నాందిగా మారిందన్నారు. ఎందరికో ప్రేరణగా నిలిచి ఉద్యమం ఉవ్వెత్తున ఉప్పెనలా ఎగిసిపడేలా చేసిందని అన్నారు. నీ బాంచన్ దొర కాళ్లు మొక్కుతా అన్న బలహీనుల చేత బందుకు పట్టించిన చాకలి ఐలమ్మను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మాణిక్యం, విలేజ్ డెవలప్మెంట్ నాయకులు దేవులపల్లి శ్రీనివాస్, మల్లేష్ గౌడ్, బాలేష్, డి. సాయి, బస్తి దవఖాన డాక్టర్ మీనా, యూటీఎఫ్ నాయకులు జగన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ మైనారిటీల సంక్షేమానికి కృషి

## - క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్






**మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 10, (తెలంగాణ దిశ)** :క్రైస్తవ మైనారిటీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ అన్నారు. బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టరేట్ ఆడిటోరియంలో క్రిస్టియన్ మైనారిటీ సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ క్రైస్తవుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. వారు రాజకీయంగా, సామాజికంగా ప్రగతి సాధించాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష అని తెలిపారు. ప్రభుత్వ పథకాలను క్రైస్తవులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కులం సర్టిఫికెట్ జారీలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. క్రిస్టియన్ సంఘాలకు కమ్యూనిటీ హాళ్లు, చర్చిలు నిర్మించుకునేందుకు చేసుకుంటున్న దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. క్రిస్టియన్ స్మశాన వాటికలకు సంబంధించిన భూమి కేటాయింపుల పనులను వేగవంతం చేయాలని అన్నారు. విద్యా ఉపాధి రంగంలో క్రిస్టియన్లు రాణించాలని తెలిపారు. క్రిస్టియన్లు ఐకమత్యంతో మెలగాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రిస్టియన్లపై దాడుల విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ రాధిక గుప్తా మాట్లాడుతూ క్రిస్టియన్ మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల పథకాలను అర్హులైన మైనారిటీల కుటుంబాలకు అందజేస్తామని అన్నారు. ఈ సమావేశంలో మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జి. కాంతమ్మ, పాస్టర్లు, క్రిస్టియన్ మైనారిటీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడాలి : సిపిఎం




**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 10, (తెలంగాణ దిశ)** :తెలంగాణ సాయుధం పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని సిపిఎం బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. టీ ఇందిర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కార్యదర్శి బి.వెంకటరామయ్య, జిల్లా కమిటీ సభ్యులు రాథోడ్ సంతోష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం పాలనలో భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం నవాబు సేనలతో వీరోచితంగా పోరాడిన చాకలి ఐలమ్మ స్ఫూర్తితో నేటి సమాజం ప్రజా సమస్యల కొరకు పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ తన చిన్న తనం లోనే విసునూరు రామచంద్రారెడ్డి గుండాలపై కమ్యూనిస్టు పార్టీ అండతో తిరగబడి వీరోచితంగా పోరాడారని గుర్తు చేశారు. వీరనారి ఐలమ్మ లాంటి త్యాగమూర్తులను గుర్తు చేసుకోవడం కోసం సెప్టెంబర్ 10 వీరనారి ఐలమ్మ వర్ధంతి నుండి దొరల, భూస్వాముల నిజాం పరిపాలన అంతమైన సెప్టెంబర్ 17 వరకు సాయుధ తెలంగాణ పోరాట వారోత్సవాలను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో 4,000 మంది కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తమ ప్రాణాలని తృణప్రాయంగా అర్పించారని నాటి పోరాటంలో కుల , మతాలకు అతీతంగా ప్రజలంతా ఏకమై ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో దొరల నిజాం రజాకార్ల సైన్యాల అకృత్యాలకు నిలిచి భూమిలేని పేదలకు 10 లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల పార్టీ కమిటీ సభ్యులు బాల వెంకటేశ్వరరావు, నాయకులు చారి, రోజా రాణి, పద్మ, శాంతి, నాగమణి, బాలపీరు, ప్రవీణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కాలనీలో కొలన్ హన్మంత్ రెడ్డి ప్యానెల్ ఘన విజయం



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 10, (తెలంగాణ దిశ)** :జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 10-సీ లోని విజయ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ కమిటీ (ఎంపీ, ఎమ్మెల్యే కాలనీ) ఎన్నికలు మంగళవారం కాలనీలోని కల్చరల్ సెంటర్ హాల్ లో జరిగాయి. ఈ ఎన్నికల్లో కొలన్ హన్మంత్ రెడ్డి ప్యానెల్ ఘన విజయం సాధించింది. ఆయన ప్యానెల్ తరఫున పోటీ చేసిన 11 మందిలో 10 మంది విజయం సాధించారు. కొలన్ ప్యానెల్ లో ఎస్ సి, ఎస్ టి క్యాటగిరీలో నాగర్ కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి విజయం సాధించారు. మాజీ మంత్రి రెడ్యానాయక్ పై ఆయన గెలుపొందారు. ఉమెన్ క్యాటగిరీ వి. సీతామాధురి, ఓపెన్ క్యాటగిరీ పి.గాయత్రీ లత, కె. ముత్యంరెడ్డి, పి. రవీంద్ర, వై. రంగారావు, ఎం. సురేందర్రెడ్డి, ఎన్. సూర్యప్రకాశరావు, ఏ. సందీప్ రెడ్డి, కొలన్ హన్మంత్ రెడ్డి గెలుపొందారు. రంజిత్ రెడ్డి ప్యానెల్ లో అనుపమరెడ్డి ఒక్కరే విజయం సాధించారు. ఇదిలా ఉండగా మొత్తం 304 ఓట్లకు గాను 227 ఓట్లు పోలయ్యాయి. రంజిత్ రెడ్డి ప్యానెల్, హన్మంత్ రెడ్డి ప్యానెల్ ఈ ఎన్నికల్లో పోటీ చేశాయి. మేనేజింగ్ కమిటీలో 11 మంది కార్యవర్గ సభ్యులకు గాను ఈ ఎన్నికలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన వారంతా సమావేశం ఏర్పాటు చేసుకుని చీఫ్ అడ్వైజర్ గా(నాగర్ కర్నూల్ ఎంపీ) మల్లు రవి, అధ్యక్షులుగా కొలన్ హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎన్. సూర్య ప్రకాష్ రావు, జనరల్ సెక్రటరీగా ఏ. సందీప్ రెడ్డి, కోశాధికారిగా వి. సీతామాధురి మరియు కమిటీ మెంబర్లగా కె. ముత్యం రెడ్డి, పి. రవీంద్ర, ఎం. సురేందర్ రెడ్డి, పి. గాయత్రీలత, సి. అనుపమ రెడ్డి లను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో సినీ, రాజకీయ పలువురు ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

# అణచి వేతలకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ

## - మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా





**మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 10, (తెలంగాణ దిశ)** :సమాజంలో అణచి వేతలకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ నేటి యువతకు స్ఫూర్తిదాయకమని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, వివిధ కుల సంఘాల ప్రతినిధులతో కలసి జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సామాజిక సమానత్వం కోసం తన జీవితాన్ని త్యాగం చేసారని కొనియాడారు. ఆమె పోరాటం కేవలం ఒక వర్గానికే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. నేటి యువత ఐలమ్మ ధైర్యసాహసాలను ఆదర్శంగా తీసుకొవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసీ వెల్ఫేర్ అధికారి ఝాన్సీరాణి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి కాంతమ్మ, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి వినోద్ కుమార్, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

## వీరనారి చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులు





**కుషాయిగూడ, సెప్టెంబర్ 10, (తెలంగాణ దిశ)** :భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడిన ధీర వనిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఈసీఐఎల్ చౌరస్తాలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పలువురు కాంగ్రెస్ నేతలు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావునగర్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్, సీనియర్ నాయకులు, బొజ్జ రాఘవరెడ్డి, కొత్త అంజిరెడ్డి, పాకాల రాజు, పెద్ది శ్రీనివాస్ గుప్త, భూపాల్ రెడ్డి, ఓబిసి కన్వీనర్ పాత కోటి రామలింగం, భద్రగామ నర్సింహా, బాల్ నర్సింహా, ఎస్ఎం. సాహెబ్. ఎస్ కె. సలీమ్, ఎస్ఎన్ రావు, ఎస్ఎం. పీరా, ఇబ్రాహీం, దస్తగిరి, అల్లాబక్షీ, శుభానీ, రహమతుల్లా ఖాన్, అక్బర్, విల్సన్, తాడూరి ఉషారాణి, సునీత సంధ్య, మాధవి రాణి, లక్ష్మి విజయ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర సంఘం రాష్ట్ర నూతన అధ్యక్షులు రమేష్ మంజల్కర్ కు ఘనంగా సన్మానం



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 10, (తెలంగాణ దిశ)** :అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా రమేష్ మంజల్కర్ ను బుధవారం షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన ఆయనను శాలువాతో సన్మానించి అభినందించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వడ్డెర కులస్తుల సంక్షేమం కోసం కృషి చేస్తానని అన్నారు. వడ్డెర సంక్షేమ సంఘం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుంజ శ్రీనివాస్, పెద్ద తిమ్మయ్య, డాన్ శీను, గోపాల్, హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూ పోరాటానికి నాంది పలికిన చాకలి ఐలమ్మ



**కుషాయిగూడ, సెప్టెంబర్ 10, (తెలంగాణ దిశ)** :వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ బుధవారం ఈసీఐఎల్ చౌరస్తాలోని ఆమె విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ధైర్యవంతురాలు, తొలి తెలంగాణ భూ పోరాటానికి నాంది పలికారని అన్నారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం, బడుగు వర్గాల గౌరవం కోసం తన జీవితాన్ని అర్పించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాప్రా డివిజన్ నాయకులు బాబురావు, జి. సత్యనారాయణ, సంతోష్ చారి, మూర్తుజ తదితరులు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# క్రిస్టియన్ మైనారిటీల సమస్యలను పరిష్కరించాలి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 10, (తెలంగాణ దిశ)** :క్రిస్టియన్ మైనారిటీల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ ను పలువురు క్రిస్టియన్లు కోరారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా మైనారిటీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో మేడ్చల్ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో క్రిస్టియన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాధికా గుప్తా మాట్లాడుతూ క్రిస్టియన్ల, పాస్టర్ల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి అసెంబ్లీలో శ్మశాన వాటికలు, అవాంతరాలు లేని చర్చి అనుమతులు మంజూరు చేయాలని కోరారు. అదే విధంగా కుల ధృవీకరణ పత్రాలు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, పీఎం15 పాయింట్ ప్రోగ్రామ్ తో పాటు ఇతర సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాస్టర్ల, క్రైస్తవ సమాజం సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చిన వ్యక్తి తెలిపారు. జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కాంతమ్మతో పాటు పలువురు క్రిస్టియన్లు, పాస్టర్లు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఇండియా, చైనా సంబంధాలు కొత్త దారి ?

భారత్ నుంచి వచ్చే దిగుమతులపై ట్రంప్ విధించిన 50 శాతం సుంకాల భారం అమల్లోకి వచ్చిన కొన్ని గంటల తర్వాత భారత ప్రధాని నరేంద్రమోదీ చైనాలో అడుగు పెట్టారు.ప్రస్తుతం భారత్ నుంచి అమెరికాకు ఎగుమతయ్యే వజ్రాలు, రొయ్యలు వంటి వాటిపై 50శాతం సుంకం చెల్లించాల్సి ఉంది.రష్యా నుంచి ముడి చమురు దిగుమతి చేసుకుంటున్నందుకు భారత్‌కు ఈ శిక్ష విధించినట్లు ట్రంప్ చెబుతున్నారు.భారత ఎగుమతుల లక్ష్యాలపై ట్రంప్ సుంకాలు బలమైన శాశ్వత గాయాలను మిగిల్చే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు.ఇలాంటి పరిస్థితుల మధ్య ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన రెండు దేశాల నాయకులు తమ మధ్య వాణిజ్య సంబంధాల పునరుద్ధరణకు ప్రయత్నిస్తున్నారు.అయితే గతంలో ఈ రెండు దేశాల మధ్య సంబంధాల్లో అపనమ్మకం, సరిహద్దు వివాదాలు కీలకంగా ఉన్నాయి.సింపుల్‌గా చెప్పాలంటే, ఈ రెండు దేశాల సంబంధాల్లో ఏం జరుగుతుందనేది ప్రపంచ దేశాలకు ఆసక్తికరంగా మారింది.అమెరికా, పశ్చిమ దేశాలు భావిస్తున్నట్లు చైనాకు వ్యతిరేకంగా భారత్ ఎన్నటికీ ఒక రక్షణ కవచంగా ఉండదు. మోదీ పర్యటన కీలక మలుపును సూచిస్తుంది" అని ఆయన ఆ వ్యాసంలో పేర్కొన్నారు.భారత్, చైనా ప్రపంచ ఆర్థిక శక్తులు. ప్రపంచంలో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థల్లో చైనా రెండో స్థానంలో, భారత్ ఐదో స్థానంలో ఉన్నాయి.అయితే భారత్ సాధిస్తున్న 6 శాతం వృద్ధి రేటు, 4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, 5 ట్రిలియన్ డాలర్ల స్టాక్ మార్కెట్ లాంటి అంశాలు భారత్ 2028కల్లా ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ఐఎంఎఫ్ అంచనా వేసింది ప్రపంచంలో అతి పెద్ద రెండు ఆర్థిక వ్యవస్థలైన అమెరికా చైనా ఎలా కలిసి పని చేస్తాయా అని చూస్తున్నప్పుడు.. రెండు, మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలు కలిసి ఎలా పని చేస్తాయా అని చూడాల్సిన సమయం వచ్చింది" అని బీజింగ్‌లోని ఉసావా అడ్వైజరీ వ్యవస్థాపకుడు కియాన్ లియు అన్నారు.అయితే ఈ రెండు దేశాల సంబంధాల్లో అనేక సవాళు ఉన్నాయి.2020 జూన్‌లో గాల్వాన్ లోయలో హింసాత్మక సంఘర్షణ, రెండు దేశాల సంబంధాలను గతంలో ఎన్నడూ లేనంత క్షీణ దశకు చేర్చింది.ఇది ఆర్థిక సంబంధాల మీదనే ఎక్కువ ప్రభావం చూపింది. రెండు దేశాల మధ్య ప్రత్యక్ష విమానాల రాకపోకల్ని నిలిపివేయడం, వీసాలు, పెట్టుబడులు ఆపేయడంతో మౌలిక వసతుల ప్రాజెక్టుల నిర్మాణం మందగించింది. టిక్‌టాక్ సహా చైనాకు చెందిన 200కి పైగా యాప్‌లను భారత్ నిషేధించింది.పశ్చిమ దేశాల ఆలోచనలకు భిన్నమైన ప్రపంచ దృష్టి కోణాన్ని ప్రదర్శిస్తోన్న షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ సదస్సులో పాల్గొనేందుకు మోదీ చైనా వెళ్లారు. ఇందులో భారత్‌తో పాటు చైనా, పాకిస్తాన్, ఇరాన్, రష్యా సభ్య దేశాలు.గతంలో భారత్ ఈ సంస్థ ప్రాధాన్యాన్ని తక్కువగా అంచనా వేసింది.ఈ సంస్థ కొన్నేళ్ల వరకు గుర్తించదగిన ఫలితాలేవీ సాధించలేదని విమర్శకులు చెబుతున్నారు.2025 జూన్‌లో జరిగిన ఎస్‌సీఓ రక్షణ మంత్రుల సమావేశంలో ఉమ్మడి ప్రకటనపై ఏకాభిప్రాయం కుదరలేదు. ఈ ప్రకటనలో పహల్గాంలో తీవ్రవాదుల దాడిపై ఎటువంటి ప్రస్తావన లేకపోవడంతో భారత్ అభ్యంతరాలు వ్యక్తం చేసింది.అయితే దిల్లీ, వాషింగ్టన్ మధ్య సంబంధాలు క్షీణించడంతో భారత్ మళ్లీ షాంఘై సహకార సంస్థ ప్రాధాన్యాన్ని గుర్తించేలా చేసిందని నిపుణులు చెబుతున్నారు.అదే సమయంలో ట్రంప్ సుంకాల దాడితో ఆసియాన్ దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాల ప్రాధాన్యాన్ని చైనా గుర్తించింది.2024 అక్టోబర్‌లో రష్యాలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో మోదీ చివరిసారిగా జిన్‌పింగ్, వ్లాదిమిర్ పుతిన్‌లను కలిశారు. త్వరలో చైనా, భారత్‌తో త్రైపాక్షిక చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నట్లు రష్యన్ రాయబార కార్యాలయ అధికారులు తెలిపారు.చైనా తయారీ నైపుణ్యం, భారత్ సేవా రంగ బలాలు, రష్యా సహజ వనరులనుఉపయోగించుకోవడం ద్వారా ఈ మూడు దేశాలు అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవచ్చు" అని బాజపేయీ తన వ్యాసంలో రాశారు. భారత్ ఉత్పత్తి, తయారీ రంగంలో చైనా మీద ఆధారపడుతోంది. ఎందుకంటే భారత్‌లో తయారవుతున్న అనేక వస్తువుల ముడి పదార్థాలు చైనా నుంచే దిగుమతి అవుతున్నాయి. ఆ వస్తువుల మీద దిగుమతి సుంకాలు తక్కువగా ఉండాలని భారత్ ఆశిస్తోంది.చైనా సరఫరా వ్యవస్థలతో ఆగ్నేయాసియా దేశాలు పొందుతున్న ప్రయోజనాలను పొందడంలో భారత్ అనుసరిస్తున్న కఠిన పారిశ్రామిక విధానాలు అడ్డంకిగా మారాయని నిపుణులు చెబుతున్నారు.చైనాతో భారత్ భాగస్వామ్యం కోరుకోవడంలో బలమైన కారణం ఉందని, భారత్ మరిన్ని ఎలక్ట్రానిక్స్ తయారీకి ప్రయత్నిస్తోందని ఆసియా డీకోడెడ్ పరిశోధన సంస్థ వ్యవస్థాపకురాలు ప్రియాంక కిషోర్ అన్నారు.చైనా నుంచి వచ్చే వీసా అభ్యర్థనలను భారత్ త్వరగా ఆమోదించాలి. అప్పుడే ఇది చైనాకు సులభమైన విజయం అవుతుంది. ప్రత్యక్షంగా లేదా పెట్టుబడుల ద్వారా భారత మార్కెట్లలోకి ప్రవేశించాలని చైనా భావిస్తోంది. ఇదే జరిగితే భారత్‌లో తగ్గుతున్న అమెరికన్ పెట్టుబడుల లోటును పూడ్చుకోవచ్చు" అని ప్రియాంక కిషోర్ అభిప్రాయపడ్డారు."140 కోట్ల మందికి తమ ఉత్పత్తులను అమ్మే అవకాశాన్ని బీజింగ్ స్వాగతిస్తుంది" అని ఆమె చెప్పారు.రెండు దేశాల మధ్య సంబంధాల్లో ఉన్న సంక్లిష్టత దృష్ట్యా ఒక్క సమావేశం లోనే ఏదో అద్భుతం జరిగే అవకాశం లేదు. అలాంటి అద్భుతం కోసఈ రెండు దేశాలు ఇంకా చాలా దూరం ప్రయాణిం చాలి. అయితే చైనాలో మోదీ పర్యటన అందుకు అవసరమైన ప్రారంభాన్ని అందిస్తుంది. అంతే కాకుండా భారత్‌కు ప్రత్యామ్నా యాలు ఉన్నాయనే సంకేతాన్ని వాషింగ్టన్‌కు పంపిస్తుంది.

# రజక సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ లో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు









**కుషాయిగూడ, సెప్టెంబర్ 10, (తెలంగాణ దిశ) :** తెలంగాణ రజక సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తాలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు ప్రముఖులు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు బేతి సుభాష్ రెడ్డి, కార్పొరేటర్లు సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, ప్రభుదాస్, బొంతు శ్రీదేవి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, నేషనల్ జర్నలిస్ట్ యూనియన్ (ఇండియా) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై ఐలమ్మ విగ్రహానికి పూలమాలేసి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక చాకలి ఐలమ్మ అని అన్నారు. మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తి అని అన్నారు. భావితరాలకు ఆ మహనీయురాలి చరిత్ర తెలుసుకునేందుకు ఆమె జీవిత చరిత్రను పాఠ్యాంశంగా పెట్టి గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, శ్రీనివాస్ రెడ్డి, గోల్లూరు అంజయ్య, కొత్త అంజిరెడ్డి, ప్రసాద్ గుప్తా, కాసం మహిపాల్ రెడ్డి, నాగిళ్ల బాల్ రెడ్డి, యాదగిరి రావు, చంద్రశేఖర్, రాజన్న, మోహన్ రెడ్డి, శరత్, రాఘవరెడ్డి, వంజరి ప్రవీణ్, రాజిరెడ్డి మణెమ్మ, రవీందర్ రెడ్డి, పెద్ద శ్రీనివాస్ గుప్త, అల్లూరయ్య, బేతాళ బాలరాజు, బాల్ నరసింహ, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పి. మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కుమార్, కోశాధికారి కోలా సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు ఎండి. రియాజ్, గార్లపాటి శ్రీనివాస్ రావు, ఎన్. శ్రీనివాస్ రెడ్డి,కడారి శ్రీనివాస్, కార్యదర్శి ప్రశాంత్ కుమార్, సంయుక్త కార్యదర్శి ముత్యం ముఖేష్ గౌడ్, గాడిపల్లి పరమేశ్వర్, మోహన్ రెడ్డి, సింగం రాజు, హుస్సేన్, కాంగ్రెస్‌నాయకులు కాప్రా డివిజన్ నాయకులు బాబురావ్, జి. సత్యనారాయణ, సంతోష్ చారి, తెలంగాణ రజక సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శనిగరం అశోక్, రాష్ట్ర అధ్యక్షులు ముంజంపల్లి రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజు, సోమయ్య రాష్ట్ర కార్యదర్శి సకినాల రవి, రాష్ట్ర కోశాధికారి జంజీరాల సత్యనారాయణ, యాకయ్య, రత్నాల కనకయ్య, పెద్దాపురం కుమార్ స్వామి, సాయి, కొమురయ్య, లింగయ్య, వెంకన్న, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మకు జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు



**కుషాయిగూడ, సెప్టెంబర్ 10, (తెలంగాణ దిశ) :** తెలంగాణ ఉద్యమ కారిణి వీరవనిత చాకలి ఐలమ్మకు జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని ఈసీఐఎల్ చౌరస్తాలోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రజక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శనిగరం అశోక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు మెరుగు చంద్రమోహన్, జిల్లా ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులు పి. మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కుమార్, కోశాధికారి కోలా సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు ఎండి. రియాజ్, గార్లపాటి శ్రీనివాస్ రావు, ఎన్. శ్రీనివాస్ రెడ్డి, కడారి శ్రీనివాస్, కార్యదర్శి ప్రశాంత్ కుమార్, సంయుక్త కార్యదర్శి ముత్యం ముఖేష్ గౌడ్, గాడిపల్లి పరమేశ్వర్, మోహన్ రెడ్డి, సింగం రాజు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ లో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహా ఏర్పాటుకు భూమి పూజ

### - కాంగ్రెస్ నేత నెమలి అనిల్ కుమార్





**మల్లాపూర్, సెప్టెంబర్ 10, (తెలంగాణ దిశ)** :తెలంగాణ ఉద్యమ కారిణి వీరవనితచాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ సీనియర్ నాయకులు నెమిలి అనిల్ కుమార్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద ఉన్న విగ్రహాల గుట్ట మీద త్వరలో ఏర్పాటు చేసే చాకలి ఐలమ్మ విగ్రహానికి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కులాలకు, పార్టీలకు అతీతంగా అతి త్వరలో మల్లాపూర్ లో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని ప్రకటించారు.

తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన చాకలి ఐలమ్మ ఆశయాలు నేటి యువతకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు, వివిధ పార్టీ నాయకులు పాల్గొని ఐలమ్మ విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు.

## దాతలు 'యాత్రాదానం' లో భాగస్వామ్యం కావాలి

**హైదరాబాద్, సెప్టెంబర్ 10, (తెలంగాణ దిశ)** :యాత్ర దానం కార్యక్రమంలో దాతలు స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ కోరారు. బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులు, నిరు పేద విద్యార్థులను ప్రసిద్ధ దేవాలయాలకు, పర్యాటక ప్రాంతాలకు, విహారయాత్రలకు ఈ యాత్రల ద్వారా తీసుకువెళ్లవచ్చునన్నారు. సంతోషకరమైన రోజుల్లో ఈ కార్యక్రమం ద్వారా ఇతరుల్లోనూ ఆనందం కలిగించవచ్చునని అన్నారు. సమాజ హితానికి ప్రజా ప్రతినిధులు, కార్పొరేట్ సంస్థలు, ఎన్‌జీవోలు యాత్రాదానం కార్యక్రమాన్ని వినియోగించుకోవాలన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సేవలను అందించడంతో పాటు సామాజిక బాధ్యత గల సంస్థగా ముందుకు వచ్చి యాత్రాదానాన్ని సంస్థ ప్రారంభించిందన్నారు. యాత్రాదానం కింద బస్సుల బుకింగ్ కోసం స్థానిక ఆర్టీసీ డిపో అధికారులను సంప్రదించాలని సూచించారు. ఆర్టీసీ హెల్ప్ లైన్ నంబర్లు 040 69440000, 040 23450033 కాల్ చేసి సమాచారం



ఇస్తే సంబధిత ఆర్టీసీ అధికారులు ఫోన్ చేసి యాత్రాదాన టూర్ ప్యాకేజీల వివరాలను తెలియజేస్తారని వివరించారు. మీ జీవితంలో ప్రత్యేకమైన, ఆనందదాయకమైన రోజులను ఇతరులకు శాశ్వతంగా గుర్తుండే విధంగా టీజీఎస్ ఆర్టీసీ ద్వారా దైవదర్శనానికి గానీ, విహార యాత్రకుగానీ యాత్రాదానం చేయాలని కోరారు.

## పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి



**కమాన్ పూర్, తెలంగాణ దిశ :** పాలకుర్తి మండలం లో పంటలు మునిగిన ప్రాంతాలను పాలకుర్తి మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ పరిశీలించారు. పాలకుర్తి మండలం లో కన్నాల గ్రామంలో నీట మునిగిన వరి మరియు కొన్ని చోట్ల పత్తి పంటలు ను పరిశీలించడం జరిగింది మన మండలంలో ఎలాంటి లాంటి పంట నష్టం లేదు అని తెలిపారు. పాలకుర్తి మండలం లో గత రెండు రోజులు నుండి వర్షాలు కురుస్తున్నాయి, రానున్న ఇంకో మూడు రోజులు వర్షాలు ఉంటాయి అని మరియు పెద్దపల్లి జిల్లా లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఎల్లో అలెర్ట్ హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది అని పేర్కొన్నారు. కావున రైతు సోదరులు వర్షంలో ఎరువులు చల్లడం వల్ల ముఖ్యంగా (యూరియా) నేల నుండి కొట్టుకుపోతాయి ,బలంగా కురిసే వర్షం వల్ల ఎరువులు నేలలోకి చేరక, వృధా అయిపోతాయి మరియు చల్లిన ఎరువుల యొక్క సమర్థత (పోషకం) తగ్గుతుంది అని స్పష్టం చేశారు. రైతులు యూరియా స్టాక్ పెట్టుకోకుండా ప్రస్తుత అవసరం మేరకు మాత్రమే కొనుగోలు చేయాలని, ముందస్తుగా స్టాక్ పెట్టుకోవడం వల్ల యూరియా లోని శక్తి తగ్గిపోయి పంట దిగుబడి తగ్గుతుంది అన్నారు.

## అవసరం మేర యూరియా తీసుకుపోవాలి

**కమాన్‌పూర్, తెలంగాణ దిశ :** అవసరం మీద యూరియా తీసుకు వెళ్లాలని పాలకుర్తి మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు. రైతుల తక్షణ అవసరాల మేరకు యూరియా అందు బాటులో ఉందని, జిల్లా కార్యాలయం లో నిరంత రం సంప్రదిస్తూ మండలానికి అవసరమైన యూరియాను ఎప్పటికప్పుడు స్టాక్ తెప్పిస్తున్నామని, రైతులు ఎవరు అనవసర ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా పాలకుర్తి వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్

ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 8 గంటల నుండి మన పాలకుర్తి మండలం లోని జయ్యారం ,గుడిపల్లి మరియు పుట్నూరు గ్రామ రైతులకు 11టన్నులు యూరియాలిడీసీఎంఎస్ పుట్నూర్ కేంద్రం నందు జయ్యారం క్లస్టర్ ఏఈఓ ఎం.యోజన సన్న చిన్న కారు రైతులకు సాఫీగా పంపిణీ చేయడం జరిగింది..250 బ్యాగులు రాగా రైతులను వరుస క్రమంలో నిల్చోబెట్టి సాయంత్రం వరకు 136 మందికి పంపిణీ చేశాము, అందని 46 మంది రైతులకు టోకన్లు ఇచ్చామని మరియు పంపిణ ప్రక్రియ ఏఓ బండి ప్రమోద్ కుమార్ పర్యవేక్షించారు.

## దళారులను నమ్మి ఎవరు డబ్బులు చెల్లించ వద్దు

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, తెలంగాణ దిశ : ఉద్యోగాలు ఇప్పిస్తామని జరిగే మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు. ప్రస్తుతంజిల్లాలోని ఏ ప్రభుత్వ శాఖ పరిధిలో ఔట్ సోర్సింగ్ కాంట్రా క్ట్ పద్ధతులలో నియామకాలు జరగడం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం ఒకవేళ వివిధ అవసరాల పై తాత్కాలిక ప్రాతిప దికన ఔట్ సోర్సింగ్ లేదా కాంట్రాక్ట్ పద్ధతులలో నియామకాలు చేపడితే కలెక్టర్ ఆధ్వర్యంలో అర్హతలు పరిశీలించి,పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతులలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని కొంత మంది దళారులు అమాయకుల వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమకు సమాచారం అందిందని, నియామక ప్రక్రియలో డబ్బుకు, సిఫార్సులకు ఎక్కడ ఆస్కారం ఉండదని, ప్రజలు ఎవరు అనవసరంగా దళారులను నమ్మి మోసపోవద్దని, అనవసరంగా డబ్బును కోల్పోవద్దని కలెక్టర్ పేర్కొన్నారు.

## తెలంగాణకు మరో భారీ పరిశ్రమ..

# నిజామాబాద్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద ఎఫ్‌వోఎస్ ప్లాంట్



**- రివిలేషన్స్ బయోటెక్ ఆధ్వర్యంలో యూనిట్ నిర్మాణం**
**- ఏటా 20 వేల టన్నుల ఉత్పత్తి సామర్థ్యం**
**- 2027 ఆగస్టు నాటికి పూర్తి.. 700 మందికి ఉపాధి**
**- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సహకారం**
**- 'మేక్ ఇన్ ఇండియా'కు ప్రోత్సాహం**
**- దిగుమతులపై ఆధారపడటం తగ్గింపు**

**నిజామాబాద్, తెలంగాణ దిశ :** తెలంగాణ పారిశ్రామిక రంగంలో మరో కీలక ముందడుగు పడింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఫ్రక్టో ఒలిగో శాకరాయిడ్స్ (ఎఫ్‌వోఎస్) తయారీ యూనిట్‌కు నిజామాబాద్ కేంద్రంగా మారింది. రివిలేషన్స్ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో నిజామాబాద్ మెగా ఫుడ్ పార్క్‌లో ఈ భారీ పరిశ్రమ రూపుదిద్దుకుంటోంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే భారత బయోటెక్నాలజీ, ఆహార ప్రాసెసింగ్ రంగాలు మరింత బలోపేతం కానున్నాయి. సంవత్సరానికి 20 వేల టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో నిర్మిస్తున్న ఈ యూనిట్ 2027 ఆగస్టు నాటికి కార్యకలాపాలు ప్రారంభించనుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా 200 మందికి, పరోక్షంగా మరో 500 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నా యి. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వ బయోటెక్నాలజీ ఇండస్ట్రీ రీసెర్చ్ అసిస్టెన్స్ కౌన్సిల్ (బీఐఆర్ఏసీ) ఆర్థిక సహాయం అందిస్తుండగా, తెలంగాణ ప్రభుత్వం కూడా అవసరమైన సహకారాన్ని అందిస్తోంది. ఇప్పటికే రివిలేషన్స్ బయోటెక్, బీఐఆర్ఏసీ మధ్య ఒప్పందం కూడా కుదిరింది. ఎఫ్‌వోఎస్ తయారీకి చక్కెర ప్రధాన ముడిపదార్థం. తెలంగాణలో నిజామాబాద్ ప్రాంతం చెరుకు సాగుకు, చక్కెర ఉత్పత్తికి ప్రసిద్ధి. ఇక్కడ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక చెరుకు రైతులకు దీర్ఘకాలికంగా ప్రయోజనం చేకూరుతుందని, వారికి స్థిరమైన మార్కెట్ లభిస్తుందని కంపెనీ ఒకరు వివరించారు. దేశంలో పెరుగుతున్న మధుమేహ సమస్యకు చక్కెరకు బదులుగా ఆరోగ్యకరమైన ఎఫ్‌వోఎస్ ఒక మంచి పరిష్కారమని ఆయన తెలిపారు. ఎఫ్‌వోఎస్ అనేది సహజసిద్ధమైన ప్రీబయాటిక్. ఇది జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి మేలు చేస్తుందని శాస్త్రీయంగా నిరూపితమైంది. దీన్ని న్యూట్రాసూటికల్స్, ఫంక్షనల్ బేవరేజెస్ వంటి ఉత్పత్తుల్లో ఎక్కువగా వినియోగిస్తున్నారు. రివిలేషన్స్ బయోటెక్ సంస్థ తన ప్రత్యేకమైన, పర్యావరణహిత టెక్నాలజీతో దీనిని ఉత్పత్తి చేయనుంది. ఇప్పటికే ఈ సంస్థ 'స్వీట్ స్పాట్' బ్రాండ్ పేరుతో ఎఫ్‌వోఎస్‌ను రిటైల్ మార్కెట్లో విక్రయిస్తోంది. ఈ యూనిట్ భారత బయోటెక్నాలజీ ప్రస్థానంలో ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుం దని కంపెనీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. "ఈ ప్రాజెక్టు భారత ప్రభుత్వ 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యానికి అనుగుణంగా ఉంది. దీని ద్వారా దిగుమతులపై ఆధారపడటం తగ్గడమే కాకుండా, భవిష్యత్తులో భారత్‌ను ప్రపంచంలోనే అతిపెద్ద ఎఫ్‌వోఎస్ ఎగుమతిదా రుగా నిలబెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నాం" అని ఆయన అన్నారు.

# మరణాల మిస్టరీ.. 5 నెలల్లో 30 మంది..



**గుంటూరు, తెలంగాణ దిశ :** గుంటూరు రూరల్ మండలంలోని తురకపాలెం గ్రామాన్ని వరుస మరణాలు భయపెడుతున్నాయి. 5 నెలల వ్యవధిలో సుమారు 30 మంది చనిపోయారు. దీనిపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విషయం కాస్త వైద్యాధికారులకు తెలియడంతో.. ప్రస్తుతం వైద్య బృందాలు గ్రామంలో పర్యటిస్తున్నాయి. అలానే ఎపిడిమిక్ బృందంతోపాటు గుంటూరు మెడికల్ కాలేజీకి చెందిన వైద్యబృందం కూడా ప్రస్తుతం గ్రామంలో పర్యటిస్తోంది. మృతి చెందిన వారి ఇళ్లకు వెళ్లిన వైద్య బృందం.. బాధితు కుటుంబ సభ్యుల నుంచి రక్త నమూనాలు సేకరించారు. ఈ మరణాలకు కారణం దోమకాటా.. లేక ఇతర కారణాలు ఏవైనా ఉన్నాయా అనే కోణంలో కూడా పరిశోధిస్తున్నారు. బ్లడ్ టెస్ట్, నీటి పరీక్షల ఫలితాలు వస్తే.. ఈ వరుస మరణాలకు కారణం తెలిసే అవకాశం ఉందని భావిస్తున్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ.. అప్పటి వరకు ఆరోగ్యంగా ఉన్న వారు ఉన్నట్లుండి అనారోగ్యానికి గురవుతున్నారు. అలాంటి వారిని ఆస్పత్రులకు తరలించినా ప్రయోజనం లేకుండా పోతుందని బాధిత కుటుంబ సభ్యులు వెల్లడించారు. వరుస మరణాలకు కారణం తెలియక గ్రామాస్తులు భయపడుతున్నారు. అలానే గ్రామస్తులు చనిపోవడానికి కొత్త వైరస్ లేదా బ్యాక్టీరియా కారణమా అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఈ సమస్య మీద దృష్టి సారించింది. సమస్యకు కారణాలు తెలుసుకునేందుకు శుక్ర, శని వారాల్లో.. ఎపిడిమిక్ సెల్ ద్వారా గ్రామంలో సర్వే నిర్వహించారు. అది ఇంకా కొనసాగుతుంది. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను కలిసి.. ఎలా చనిపోయారు.. మృతి చెందడానికి ముందు వారు ఎదుర్కొన్న అనారోగ్య సమస్యల గురించి పలు ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకుంటున్నారు. ముందస్తు జాగ్రత్తగా వ్యాధి అనుమానిత కుటుంబ సభ్యుల నుంచి రక్తనమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపారు. అలానే గ్రామంలో మంచినీటి నమూనాలను కూడా సేకరించి టెస్ట్ చేస్తున్నారు. చనిపోయిన వారిలో కొందరు దోమ కాటు వల్ల అనారోగ్యం బారిన పడ్డారని బాధిత కుటుంబ సభ్యుల తెలిపారు. దోమ కుట్టిన దగ్గర బొబ్బలు వచ్చాయని... అనంతరం వారు చనిపోయారని తెలిపారు. అలానే చనిపోయిన వారిలో కొందరికి చీప్ లిక్కర్ అలవాటు కూడా ఉందని తెలిసింది. చనిపోయిన వారిలో ఎవరి మీద అయిన దీని ప్రభావం ఏమైనా ఉందా అనే అంశాన్ని నిర్ధారించాల్సి ఉంది. అయితే మరణాలకు వైరస్, బ్యాక్టీరియా జ్వరాలు కారణం కాదని వైద్య బృందాలు తమ ప్రాథమిక పరిశీలనలో వెల్లడైనట్లు తెలిసింది. చనిపోయిన వారిలో పురుషులే అధికంగా ఉన్నారని తెలిపారు. ఇక వీరిలో 65 ఏళ్లు పైబడిన వారు ఆరుగురు ఉండగా.. మిగతా వారంతా 60 ఏళ్ల లోపే వారని తెలిపారు. ఈ మరణాలకు జీవనశైలి వ్యాధులు కూడా కారణమని కొందరు నిపుణుల అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ మరణాల మిస్టరీకి అసలైన కారణాలు ఏమిటో తెలియాల్సి ఉంది. రెండు రోజుల్లో రక్తనమూనాలు, నీటి నమూనాల పరీక్ష ఫలితాలు వైద్య ఆరోగ్య శాఖకు అందుతాయని తెలిసింది. ఇవి వస్తేనే మరణాల మిస్టరీ వీడేందుకు అవకాశం ఉంది అంటున్నారు.

# డీఎస్సీ ఉపాధ్యాయుల వేతనాలు వెంటనే చెల్లించాలి

**జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు**



**జమ్మికుంట, తెలంగాణ దిశ :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మండలం లో జమ్మికుంట, మాచినపల్లి, ఆబాది జమ్మికుంట, కోరపల్లి, మోత్కులగూడెం, రంగమ్మపల్లి, పెద్దంపల్లి, విలాసాగర్, కొత్తపల్లి తదితర గ్రామాల్లోని వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకుంటూ సభ్యత్వ నమోదు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటం తర్వాత గత ఫిబ్రవరిలో కరీంనగర్ జిల్లాలో నియామకం పొందిన 2008 డీఎస్సీ ఉపాధ్యాయుల వేతనాలు ఇప్పటివరకు చెల్లించలేదని వారి వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎన్నికలలో హామీ ఇచ్చిన మేరకు రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, గత కొన్ని ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే చెల్లించాలని, ఈ మధ్యలో ప్రభుత్వం చేపట్టిన ప్రమోషన్లలో జాయిన్ కాకుండా ఖాళీగా మిగిలిపోయిన మిగతా నాన్ జాయినింగ్ పోస్టులను సీనియారిటీ లిస్టులలో తర్వాత ఉన్న అభ్యర్థులచే భర్తీ చేయాలని, టెట్ విషయంలో సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఉపాధ్యాయుల్లో నెలకొన్న గందరగోళాన్ని తొలగించడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని, పదవీ విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులు వారికి రావాల్సిన ప్రయోజనాలు రాకపోవడం వలన ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతూ తీవ్రమైన మానసిక క్షోభకు గురి అవుతున్నారని వెంటనే గ్రీన్ ఛానల్ ద్వారా పదవి విరమణ పొందిన పొందుతున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆర్థిక ప్రయోజనాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు, తో పాటు జిల్లా సహా అధ్యక్షులు కట్కూరి శ్రీధర్ రెడ్డి, జిల్లా స్పోర్ట్స్ వింగ్ కన్వీనర్ జిట్టవేణి శ్రీను, జమ్మికుంట మండల శాఖ అధ్యక్షుడు బైరి సురేష్, కామిరెడ్డి రాజిరెడ్డి, కేతిరి శ్రీనివాస్ రెడ్డి, పింగిలి విజయ, అలబాక పణి కుమార్, బండ సారంగం, స్నేహలత, పద్మ, వీరాచారి తదితరులు పాల్గొన్నారు...

## పాలకుర్తి మండలం లో ఫోటో స్టూడియోలు బంద్

**కమాన్ పూర్, తెలంగాణ దిశ:** పెద్దపెల్లి జిల్లా ఇచ్చిన పిలుపుమేరకు పాలకుర్తి మండలం ఫోటో మరియు వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటో స్టూడియోల బంద్ విజయవంతం అయిన ది... ఫోటోగ్రఫీకి సంబంధించిన ముడి సరుకుల ధరలు, స్టూడి యోల నిర్వహణ భారం, రవాణా చార్జీలు పెరగడం వలన పెరిగిన ధరలు అమల్లోకి రావాలని కోరుతూ ఈరోజు ఫోటో స్టూడియోల బంద్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్ర మంలో ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ స్వచ్ఛందంగా పాల్గొంటూ స్టూడియో లను బంద్ చేయడం జరిగింది... ఈ కార్యక్రమానికి సహకరిం చిన ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ మిత్రులకు, ఫోటోగ్రఫీ కస్టమర్ దేవుళ్లకు వందనాలు అని తెలిపారు.




# కోనసీమలో ట్రాన్స్ ఫర్మర్ల మాయం..?!

**కాకినాడ,తెలంగాణ దిశ :** డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని ట్రాన్స్‌కోలో అవినీతి రాజ్యమేలుతోంది. లైన్‌మెన్లు, సిబ్బంది ప్రతీ పనిలోనూ మాముళ్లను దండుకోవడంలో నిమగ్నమవుతున్నారన్న ఆరోపణలపై అధికారులు చేపట్టిన విచారణలో విస్తుపోయే వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి.. టిడ్కో భవనాల వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన 17 ట్రాన్స్ఫార్మర్లనే లేపేసి ఆపై అక్కడ ఎందుకు పనికి రాని డొక్కు ట్రాన్స్‌ఫార్మర్లు పెట్టారని ఆరోపణలున్నాయి. దర్యాప్తు ప్రారంభించిన అధికారులు ఒక్కొక్కటి వెలికి తీస్తున్నారు. అయితే తవ్వే కొద్దీ ట్రాన్స్‌కో సిబ్బంది అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి.. దీంతో ఇప్పటికే ఇద్దరు లైన్‌మెన్లపై చర్యలు చేపట్టిన అధికారులు ఇంకా ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురిపై విచారణ చేపట్టారు. అమలాపురం పురపాలక పరిధిలోని సుమారు 1300 కుటుంబాలకు బోడసకుర్రు గ్రామంలో టిడ్కో భవనాలను నిర్మించి ఇచ్చింది ప్రభుత్వం ఇక్కడ లో విద్యుత్తు సరఫరా నిమిత్తం సుమారు 24 ట్రాన్స్ఫార్మర్లను అప్పట్లో ఏర్పాటు చేశారు. ఇవి పూర్తి నాణ్యతతో కూడిన టాటా సంస్థకు చెందిన ఫైవ్ స్టార్ రేటింగ్ ట్రాన్స్‌ఫార్మర్లు.. అయితే వీటిని తొలగించి వాటి స్థానంలో పాతకాలపు ఎందుకు పనికిరాని స్టెప్‌డౌన్ ట్రాన్స్‌ఫార్మర్లను గుట్టుచప్పుడు కాకుండా బిగించి వాటిని అమ్మేసుకున్నారన్న ఆరోపణల మధ్య దర్యాప్తు చేపట్టారు అధికారులు.. అయితే ఇక్కడ తొలగించిన వాటిని ఆక్వాచెరువులకోసం అమ్మేసుకున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది.. అయితే దీనిపై మరింత సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకునేందుకు అధికారులు సన్నద్ధమవుతు న్నారు..అనధికార లేఅవుట్లు నుంచి అక్రమ ఆక్వా చెరువులవరకు అక్రమాలకు తెర తీశారు సిబ్బంది.. ప్రభుత్వ నిభందనలు ఇది అక్రమమని తెలిసినా కూడా ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు చేసి భారీగా డబ్బులు తీసుకున్న ఉదంతాలు బయటకు వచ్చాయి.. ముమ్మిడివరంలోని అనాతవరం వద్ద ఓఅనధికార లేఅవుట్‌లో రమేష్ అనే లైన్‌మేన్ మూడు విద్యుత్తు స్తంభాలను నిలబెట్టడమేకాదు వాటికి కండకర్లను ఏర్పాటు చేసి ఆపై ట్రాన్స్‌ఫార్మర్ బిగించాడు. దీనికోసం సదరు లేఅవుట్ దారునుంచి భారీ స్థాయిలో డబ్బులు తీసుకుని ఈ అక్రమాలకు పాల్పడ్డాడు. అయితే దీనిపై ఫిర్యాదు అందడంతో విచారణకు ఆదేశించిన ఉన్నతాధికారులు సదరు లైన్‌మేన్ రమేష్‌ను సస్పెండ్ చేశారు. అనధికార లేఅవుట్లుకు, అక్రమ ఆక్వాచెరువులకు అడ్డగోలు కనెక్షన్లతో దండుకోవడమే కాక ప్రతీ పనికి లంచాలు డిమాండ్ చేస్తున్న కామనగరువుకు చెందిన మరో లైన్‌మేన్ పినిపే శ్రీనుపై రూ.20 వేలు డిమాండ్ చేశాడని అధికారులకు పిర్యాదు అందింది.. సదరు లైన్‌మేన్‌పైఅనేక అవినీతి ఆరోపణలు రాగా ఇతన్ని గతంలో సస్పెండ్ చేశారు. తీరప్రాంతాల్లో ఆక్వాచెరువుల వద్ద అడ్డగోలుగా అక్రమ విద్యుత్తు కనెక్షన్లు వచ్చేలా చేసి భారీ స్థాయిలోఅక్రమార్జన చేశాడన్న ఆరోపణలు ఇతనిపై ఉన్నాయి. కామనగరువు పంచాయితీ పరిధిలో లైన్‌మేన్‌గా పనిచేస్తున్న శ్రీను భారీ స్థాయిలో అక్రమార్జన చేశాడన్న ఆరోపణలపై విచారణ జరుగుతోంది.. ఇదేవిధంగా అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో విద్యు త్తుశాఖలో లంచం లేదనిదే ఏపని జరడం లేదని పలువురు ఫిర్యాదులు చేయడంలపై జిల్లాలోని పలువురు ట్రాన్స్‌కో ఏఈలపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ను వెంటనే సస్పెండ్ చేయాలి



**జయశంకర్ భూపాలపల్లి, తెలంగాణ దిశ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ తిప్పనిసంతోష్ ను వెంటనే సస్పెండ్ చేయాలి. అమాయక రైతుల పేరా బినామీ వ్యవసాయ రుణాలు తీసుకొని వారి ఖాతాలో జమ చేయకుండా తన అనుచరులకు డబ్బులు బదిలాయించి అక్రమాలకు పాల్పడ్డాడని లంబాడి హక్కుల పోరాట సమితి జయశంకర్ జిల్లా అధ్యక్షులు మాలోతు నవరాం నాయక్ డిమాండ్ చేశారు. ఈ విషయమై బాధితులు బ్యాంకు ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది అదేవిధంగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు కూడా చేశారు. ఈ నేపథ్యంలో నిన్న బ్యాంకులో విచారణకు వచ్చిన అధికారి కొంతమంది స్థానిక నాయకులను వెంట వేసుకుని మేనేజర్ కు కొమ్ముగాస్తు విచారణను నీరు గార్చుచున్నారని ఆయన ఆరోపించారు. విచారణ అధికారి బ్యాంకు దస్తావేజులను స్వాధీన పరచుకొని ఆరోపణలు ఎదుర్కొంటున్న మేనేజర్ ను విధుల నుండి తొలగించి పారదర్శకంగా విచారణ చేపట్టాలని ఈ సందర్భ ంగా ఆయన డిమాండ్ చేశారు. బ్యాంకులో జరిగిన అవకతవలను తక్షణమే వెలికి తీసి బాధ్యుడైన మేనేజర్ను సర్వీస్ నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నునవత్ దన్ సింగ్ నాయక్, తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంతా గోప్యమే..

**హైదరాబాద్, తెలంగాణ దిశ:** తెలంగాణ బిజేపీ లో షోకాజ్ నోటీసులు ఇష్యూ హాట్ టాపిక్ గా మారింది. షోకాస్ నోటీసులు పంచాయతీ బిజెపి రాష్ట్ర కార్యాలయానికి చేరింది. బిజెపి రాష్ట్ర అధ్యక్ష జిల్లా పర్యటనలో నేతల మధ్య విభేదాలు బయటపడ్డాయి. అధ్యక్షుడి ముందే బాహా బాహీకి దిగుతున్న జిల్లా నేతలను కంట్రోల్ చేసే పనిలో పడింది రాష్ట్ర నాయకత్వం. ఆ క్రమంలో నోటీసులు ఇచ్చి వివరం తీసుకునే తెలిసే ప్రక్రియకు తెరలేపారు. అలా బిజెపీలో గుట్టు చప్పుడు కాకుండా షోకాస్ నోటీసులు ఇచ్చేసి వివరణలు తీసుకోవటం పార్టీలో తీవ్ర చర్చనియాంశంగా మారింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి సమక్షంలో నేతల బాహాబాహీకి దిగుతున్న నేతలు. తెలంగాణ కాషాయ పార్టీలో వర్గపోరు రోజురోజుకు పెరిగిపోతోంది. ఆఖరికి కొత్త రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు సమక్షంలోనే జిల్లా పార్టీ నేతలు బాహాబాహీకి దిగుతున్నారు. ఈ పరిస్థితి చినికి చినికి గాలివానగా మారేలా పరిస్థితి దాపురించిందనే టాక్ నేతల మధ్య నడుస్తోందట. అధ్యక్షుడిగా రామచంద్రరావు బాధ్యతలు స్వీకరించిన తర్వాత జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలోనే నేతల మధ్య వర్గ విభేదాలు బయటపడడంతో పార్టీలో చర్చనీయ అంశంగా మారిందట. వర్గపోరును కట్టడి చేసేందుకు సిద్ధమైన పార్టీ నాయకత్వం. రాష్ట్ర బిజేపీ చీఫ్ పర్యటనలో బయటపడ్డ వర్గపోరును కట్టడి చేసేందుకు పార్టీ నాయకత్వం నడుము బిగించిందట. వర్గపోరుకు కారణమవుతున్న నేతలకు మూడో కంటికి తెలియకుండా షోకాజ్ నోటీసులను పంపించిందట రాష్ట్ర బిజెపి నాయకత్వం. వారికి సంజాయిషి ఇవ్వాలని రాష్ట్ర నాయకత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో జిల్లాల నుంచి పలువూరు నేతలు హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి క్యూ కట్టారు. నాయకత్వం రాతపూర్వకంగా వారి వివరణ తీసుకుందట. అయితే ఈ ప్రక్రియ మొత్తం గుట్టు చప్పుడు కాకుండా చేపడుతూ ఉండడం గమనార్హం. కాగా వివరణ ఇచ్చేందుకు పలువురు నాయకులు కార్యకర్తలు స్టేట్ ఆఫీస్ కు క్యూ కట్టడంతో ఈ విషయం బహిర్గతమైంది. పార్టీలో రచ్చకెక్కుతున్న కమిటీ నియామకాల అంశం. కమలం పార్టీలో కమిటీల అంశంపై రచ్చకెక్కుతూ ఉండడం హాట్ టాపిక్ గా మారింది. త్వరలో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు జిల్లాల పర్యటనలు చేపడుతున్నారు. శ్రేణుల్లో జోష్ నింపాలని భావించి ఆయన ఈ టూర్లు వేస్తున్నారు. ఎందుకంటే కొత్త కమిటీలు ఏర్పాటు చేసిన నేపథ్యంలో వారికి ఈ టూర్లతో బూస్ట్ ఇచ్చినట్లు అవుతుందని భావించి ఆయన పర్యటనను కొనసాగిస్తూ ఉండగా పలు జిల్లాల్లో వర్గపోరు బహిర్గతమైంది. రామచంద్రరావు ఎదుటే బాహాబాహికి దిగుతున్నారు. సొంత పార్టీ అయి ఉండి ఒక వర్గం నాయకుడిపై మరో వర్గం నాయకులు విమర్శలు చేస్తూ ఉండడంతో పార్టీ ప్రతిష్ట దిగజారిపోతుంది. అందుకే దీనికి చెక్ పెట్టడంపై రాష్ట్ర నాయకత్వం సమాలోచనలు చేసి నోటీసులు పంపి వారి వివరణ కోరినట్లు తెలుస్తుంది. పెద్దపల్లిలో బహాబాహీకి దిగిన ప్రదీప్ రావు, రామకృష్ణారెడ్డి వర్గీయులు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఇటీవల పెద్దపల్లి జిల్లా పర్యటనకు వెళ్లారు. అక్కడ దుగ్యాల ప్రదీప్ రావు గుజ్జుల రామకృష్ణ రెడ్డి వర్గీయులు ఒకరిపై ఒకరు పరస్పరం విమర్శలు చేసుకుంటూ బాహాబాహికి దిగారు. అలాగే మహబూబ్ నగర్ పర్యటనలోను రామచంద్ర రావుకు ఇదే తరహ అనుభవం ఎదురైంది. ఎంపిడికే అరుణకు వ్యతిరేకంగా సొంత పార్టీ వారు నినాదాలు చేశారు. దానికి తోడు కరీంనగర్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎంపి ఈటల రాజేందర్ నడుమ వర్కపోరు. రంగారెడ్డి జిల్లా నేతలపై ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి అసహనం నిజామాబాద్లో కమిటీల ఇష్యూ పై ఎంపి ధర్మపురి అరవింద్ అసహనం వ్యక్తం చేయడంతో సదరు వివాదాలకు చెక్ పెట్టే దిశగా రాష్ట్ర నాయకత్వం ప్రయత్నాలు మొదలు పెట్టింది నోటీసులు అందుకున్న పెద్దపల్లి బీజేపీ నాయకులు కార్యకర్తలు నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చి తమ వివరణను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు ఆర్గనైజింగ్ సెక్రటరీలకు లిఖితపూర్వకంగా అందచేశారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన దాదాపు ఏడుగురికి ఈ నోటీసులు అందాయి. ఇదిలా ఉండగా పాలమూరు జిల్లా నాయకుడు పార్టీ రాష్ట్ర కోషాధికారి శాంతి కుమార్ సైతం ఇప్పటికే తన వివరణను రాష్ట్ర నాయకత్వానికి రాధపూర్వకంగా అందించినట్లు తెలిసింది. రాష్ట్ర కార్యాలయానికి పలు జిల్లాల పంచాయితీ చేయడంతో గుట్టు చప్పుడు కాకుండా నోటీసులు అందించిన అంశం బయటకు పొక్కింది. ఇంత సైలెంట్ గా షో కాజ్ నోటీసులు ఇచ్చి వారి వివరణ కోరడంతో పార్టీలో తీవ్ర చర్చనీయా అంశంగా మారింది. కాగా త్వరలో మరికొంతమందికి సైతం నోటీసులు అందించే అవకాశాలు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

## ఎమ్మెల్యే మెప్పు కోసమే పుట్ట మధన్నపై విమర్శలు

**-మాజీఎంపీపీపై బీఆర్ఎస్ నాయకుల ఫైర్**

**మంథని, తెలంగాణ దిశ :** మంత్రి శ్రీధర్‌బాబు, ఆయన సోదరుడు శ్రీనుబాబు మెప్పు కోసమే మాజీ ఎంపీపీ కొండ శంకర్ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌పై విమర్శలు చేస్తున్నాడని విలోచవరం గ్రామశాఖ అధ్యక్షుడు కారంగుల సురేష్, యూత్ అధ్యక్షుడు కొండ రవీందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆనాడు రాజకీయాలకు దూరమైన కొండ శంకర్‌ను గుర్తించి ఎంపీపీ పదవి వచ్చి సమాజంలో గౌరవం లభించేలా చేసిన మా నాయకుడు పుట్ట మధూకర్‌ను విమర్శించడం ఎంతవరకు సమంజసమ నిప్రశ్నించారు. మాజీ స్పీకర్ శ్రీపాదరావు మరణాంతరం హైదరాబాద్‌లో ఉన్న శ్రీధర్‌బాబును తీసుకువచ్చి రాజకీయ ఓనమాలు నేర్పించి మా నాయకుడు కాదా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష హోదాలో రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించినా, నీట మునిగిన పంటలను పరిశీలించినా తప్పు పట్టడం మీ అవివేకానికి నిదర్శనమన్నారు. ఒక నాయకుడికి ఉన్న అన్ని లక్షణాలు మా మధన్నకు ఉన్నాయని, ఒక ప్రాంతం వైపు వెళ్తే అ దిశగా ఉన్న ఊర్లను ప్రజలను కలిసి వారి కష్టాలను తెలుసు కోవడం మా మధన్న అలవాటు అని, ఆ దిశగానే తూర్పు మారుమూల ప్రాంతాలైన దమ్మూరు, నీలంపల్లి, ముకునూరు, సర్వాయిపేట స్థంబంపల్లిలాంటి గ్రామాల్లోపర్యటిస్తాడని అన్నారు.

## రూ. 6 వేల కోట్ల 'పెద్ద' నోట్లు ఇంకా చలామణీలో..



ముంబై: రిజర్వ్ బ్యాంక్ రూ. 2,000 నోట్లను ఉపసంహరించి రెండేళ్లవుతున్నా ఇప్పటికీ రూ. 5,956 కోట్ల విలువ చేసే నోట్లు చలామణీలో ఉన్నాయి. ఆర్బీఐ సోమవారం విడుదల చేసిన గణాంకాల్లో ఈ విషయం వెల్లడైంది. 2023 మే 19న ఈ పెద్ద నోట్లను వెనక్కి తీసుకుంటున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ రోజున మొత్తం రూ. 3.56 లక్షల కోట్ల విలువ చేసే రూ. 2,000 నోట్లు చలామణీలో ఉండగా నాటికి ఇది రూ. 5,956 కోట్లకు తగ్గినట్లు ఆర్బీఐ తెలిపింది. 98.33 శాతం పెద్ద నోట్లు వెనక్కి వచ్చినట్లు పేర్కొంది. రూ. 2,000 నోట్లను ఉపసంహరిస్తున్నట్లు ఆర్బీఐ ప్రకటించినప్పటికీ, వాటిని రద్దు చేయలేదు కాబట్టి చలామణీలో ఉన్నవి చెల్లుబాటు అవుతాయి. ఈ నోట్లను బ్యాంక్ అకౌంట్లలో డిపాజిట్ చేసుకోవచ్చు. తమ ఖాతాల్లో జమ చేసుకునేందుకు ఇండియా పోస్ట్ ద్వారా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై తదితర ప్రాంతాల్లోని ఆర్బీఐ ఇష్యూ ఆఫీసులకు ఇండియా పోస్ట్ ద్వారా పంపించవచ్చు.

## వాహన విక్రయాలు డౌన్

న్యూఢిల్లీ: వాహన విక్రయా లు మళ్లీ తగ్గుముఖం పట్టాయి. జీఎస్టీని హేతుబద్ధీకరించనుండటంతో ధరలు తగ్గుతాయన్న అంచనాతో కొనుగోలుదారులు వెనుకంజ వేశారు.

దీంతో వాహన విక్రయాలకు బ్రేక్‌పడింది. వాహన దిగ్గజ సంస్థలైన మారుతి సుజుకీ, హ్యుందాయ్, మహీంద్రా, టాటా మోటర్స్ అమ్మకాలు తగ్గుముఖం పట్టాయి. గత నెలలో మారుతి అమ్మకాలు ఏడాది ప్రాతిపదికన 8 శాతం తగ్గగా, హ్యుందాయ్ సేల్స్ 4 శాతం, మహీంద్రా ఒక్కశాతం తగ్గుముఖం పట్టాయి.




## దేశీయ మార్కెట్లోకి 116.5 ఇంచుల టీవీ




న్యూఢిల్లీ: దేశీయ మార్కెట్లోకి అతిపెద్ద టీవీ వచ్చేసింది. ప్రముఖ టెక్నాలజీ సంస్థ వోబ్లీ.. 116.5 ఇంచుల టెలివిజన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న టీవీల్లో ఇదే అతిపెద్దది కావడం విశేషం. 100 శాతం క్యూలెడ్ డిస్‌ప్లేంమినీలెడ్ డిస్‌ప్లే తయారైన గూగుల్ 5.0 టీవీ ఆండ్రాయిడ్ 14, 240 వాట్ల స్పీకర్ కలిగివుండటంతో థియేటర్‌లో చూసినట్టుగా ఉండనున్నదని కంపెనీ సీఈవో ఆనంద్ దూబే తెలిపారు.అతిపెద్ద టీవీని తయారు చేయడం ఇబ్బందులతో కూడుకున్నదని, ముఖ్యంగా టెక్నాలజీ పరంగా చాలా జాగ్రత్తలు తీసుకున్నట్టు చెప్పారు. దీంతోపాటు 86 ఇంచులు, 98 ఇంచుల్లో కూడా టీవీని అందుబాటులోకి తీసుకొచ్చింది.

## టీసీఎస్ ఉద్యోగుల వేతన పెంపు




ముంబై: దేశీయ ఐటీ దిగ్గజం టీసీఎస్ ఉద్యోగులకు శుభవార్తను అందించింది. 4.5 శాతం నుంచి 7 శాతం వరకు వేతన పెంపును అమలులోకి తీసుకొచ్చింది. అత్యధిక మంది ఉద్యోగుల వేతనాలు పెంచినట్టు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఈ విషయంపై ఉద్యోగులకు ఈ-మెయిల్ ద్వారా సమాచారం అందించింది. ప్రస్తుత నెల నుంచే పెరిగిన వేతనాలు అమలులోకి వచ్చాయని తెలిపింది. మార్కెట్ పరిస్థితులు నిరుత్సాహకరంగా ఉండటంతో గత కొన్ని నెలలుగా వాయిదా పడుతూ వచ్చిన వేతన పెంపు ఎట్టకేలకు అమల్లోకి వచ్చాయి.

## పసిడి పరుగు..!

న్యూఢిల్లీ: పసిడి పరుగులు పెడుతున్నది. రోజుకొక చారిత్రక గరిష్ఠ స్థాయిని తాకుతున్న విలువ మరో శిఖరానికి చేరుకున్నది. వరుసగా ఏడు రోజులుగా పెరుగుతూ వచ్చిన ధర మంగళవారం పదిగ్రాముల ధర మరో రూ. 400 ఎగబాకి రూ. 1.06 లక్షలకు చేరుకున్నది. అమెరికా ప్రతీకార సుంకాలు విధించడంతో

మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాల వైపు మళ్లించడంతో వీటి ధరలు భారీగా పుంజుకుంటున్నాయి. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల పుత్తడి ధర అంతే పెరిగి రూ. 1,05, 200 పలికింది.

# జీఎస్‌టీ తగ్గింపు నేపథ్యంలో వేచి చూసే ధోరణి ఇది తాత్కాలికమేనంటున్న నిపుణులు

న్యూఢిల్లీ: కీలకమైన పండుగల సమయంలో వినియోగదారులు (ఆన్‌లైన్ షాపర్లు) ఎలక్ట్రానిక్స్, కన్జ్యూమర్ గూడ్స్ తదితర ఉత్పత్తుల కొనుగోళ్లను వాయిదా వేసుకుంటున్నారు. వస్తు సేవల పన్ను (జీఎస్‌టీ) క్రమబద్ధీకరణతో రేట్లు తగ్గుతాయన్న అంచనాలే ఇందుకు కారణం. అయితే ఈ పరిస్థితి తాతాల్కిమేనని, ఒక్కసారి పన్ను రేట్లపై స్పష్టత వస్తే కొనుగోళ్లు తిరిగి ఊపందుకుంటాయన్నది నిపుణుల అంచనా. కేంద్ర ప్రభుత్వం సైతం జీఎస్‌టీలో శ్లాబుల తగ్గింపును వేగంగా అమల్లోకి తీసుకురావాలనుకుంటోంది. ఇందులో భాగంగానే సెప్టెంబర్ 3, 4 తేదీల్లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జీఎస్‌టీ కౌన్సిల్ భేటీ కానుంది. ప్రస్తుతం వివిధ రకాల వస్తు సేవలపై 5, 12, 18, 28 శాతం జీఎస్‌టీ రేట్లు అమల్లో ఉండడం తెలిసిందే. 12, 28 శాతం శ్లాబులను ఎత్తివేయాలన్నది ప్రతిపాదన. అప్పుడు అధిక శాతం వస్తు సేవలు 5 లేదా 18 శాతం రేట్ల పరిధిలోకి వస్తాయి. వాషింగ్ మెషిన్లు, ఏసీలు, రిఫ్రిజిరేటర్లు తదితర ఎన్నో ఉత్పత్తులపై పన్ను భారం తగ్గనుంది. ఈ%-%కామర్స్ ప్లాట్‌ఫామ్‌లపై వినియోగదారుల కొనుగోళ్ల పరంగా స్పష్టమైన మార్పు కనిపిస్తున్నట్టు గ్రాంట్ థార్న్‌టన్ భారత్ పార్ట్‌నర్ నవీన్ మల్పానీ తెలిపారు. ముఖ్యంగా అధిక విలువ కలిగిన ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాల విషయంలో ఈ ధోరణి నెలకొన్నట్టు చెప్పారు. "జీఎస్‌టీ రేట్లపై స్పష్టత ఆలస్యమయితే అప్పుడు ఎయిర్ కండీషనర్లు, రిఫ్రిజిరేటర్లు తదితర విభాగాలపై 25%-%30 శాతం మేర ప్రభావం పడొచ్చు. కొత్త శ్లాబులు అమల్లోకి వస్తే రేట్లు తగ్గుతాయన్న అంచనాలు ప్రస్తుత వేచి చూసే ధోరణికి కారణమవుతున్నాయి. ఉదాహరణకు రూ. 1.2 లక్షల ఖరీదైన స్మార్ట్‌ఫోన్ ధర జీఎస్‌టీలో సంస్కరణల అనంతరం 10 శాతం మేర తగ్గనుంది. ఈ అంచనాలు కొనుగోళ్ల నిర్ణయాలను వాయిదా వేసుకునేందుకు దారితీస్తున్నాయి"అని మల్పానీ వివరించారు. "రిటైలర్ల వద్ద ఉత్పత్తుల నిల్వలు అధికంగానే ఉన్నాయి. ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాల విభాగంలో కొనుగోళ్లు వాయిదా పడుతున్నాయి. పండుగల సీజన్ చివర్లో (అక్టోబర్) పెరిగే డిమాండ్‌కు అనుగుణంగా సన్నద్ధం అయ్యేందుకు ఈ%-%కామర్స్ సంస్థలు బ్రాండ్లతో సంప్రదింపులు చేస్తున్నాయి. జీఎస్‌టీలో పన్ను రేట్ల



సవరణ ధరల వ్యూహాల్లోనూ మార్పులకు దారితీయనుంది. మొత్తం మీద సమీప కాలంలో కనిపించే ప్రభావం తాత్కాలికమే. కొత్త పన్నులపై ఒక్కసారి స్పష్టత వస్తే అమ్మకాలు వేగంగా పుంజుకుంటాయి" అని కౌంటర్ పాయింట్ రీసెర్చ్ సీనియర్ అనలిస్ట్ శుభమ్ నింకార్ తెలిపారు. ఈ%-%కామర్స్ సంస్థలకు పండుగల సీజన్ ఎంతో కీలకం. వార్షిక అమ్మకాల్లో పావు శాతం ఈ సమయంలోనే నమోదవుతుంటాయి.

పండుగల సమయంలో కొనుగోళ్లు కేవలం సంస్కృతిలో భాగమే కాకుండా, భావోద్వేగపరమైనవి అని షిప్‌రాకెట్ ఎండీ, సీఈవో సాహిల్ గోయల్ పేర్కొన్నారు. "కొత్త గృహోపకరణం అయినా, గ్యాడ్జెట్ అయినా లేక గృహ నవీకరణ అయినా పండుగల సమయంలో కొనుగోలు చేసేందుకు కుటుంబాలు ప్రణాళికలతో ఉంటాయి. ఈ అంతర్గత డిమాండ్ కచ్చితంగా కొనసాగుతుంది. జీఎస్‌టీ క్రమబద్ధీకరణ అన్నది కొనుగోళ్ల దిశగా వినియోగదారులకు మరింత ప్రోత్సాహాన్నిస్తుంది. రేట్ల సవరణతో ధరలు అందుబాటులోకి వస్తాయి. వినియోగదారుల కొనుగోలు శక్తి పెరుగుతుంది"అని వివరించారు. జీఎస్‌టీ రేట్ల క్రమబద్ధీకరణ అన్నది నిర్మాణాత్మక సంస్కరణ అని, వినియోగానికి బలమైన ఊతం ఇస్తుందని ఫ్లిప్‌కార్ట్ చీఫ్‌కార్పొరేట్ అఫైర్స్ ఆఫీసర్ రజనీష్ కుమార్ సైతం అభిప్రాయ పడ్డారు. జీఎస్‌టీలో మార్పులు అమల్లోకి వచ్చినట్టయితే పండుగల సీజన్‌లో ఈ%-%కామర్స్ అమ్మకాలు మొత్తం మీద 15%-%20 శాతం పెరగొచ్చని (గతేడాదితో పోల్చితే) మల్పానీ అంచనా వేశారు.

## 10 గ్రాములు.. రూ.1,05,670.. ఆల్‌టైమ్ హైకి బంగారం ధర

న్యూఢిల్లీ: దేశీయ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఆల్‌టైమ్ హైకి చేరాయి. ఇటీవలికాలంలో గోల్డ్, సిల్వర్ రేట్లు క్రమేణా పెరుగుతూ సరికొత్త రికార్డులను సృష్టిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే సోమవారం తులం పసిడి, కిలో వెండి విలువ మరో రూ. 1,000 చొప్పున ఎగిశాయి. దీంతో మునుపెన్నడూ లేనివిధంగా ఢిల్లీలో 99.9 స్వచ్ఛత (24 క్యారెట్) కలిగిన 10 గ్రాముల పుత్తడి ధర రూ. 1,05,670గా నమోదైంది. అలాగే కిలో వెండి రూ. 1,26,000కు చేరిందని అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలిపింది. కాగా, ఒక్కరోజే రూ. 6,000 ఎగబాకడం గమనార్హం. సాధారణ కొనుగోలుదారులతోపాటు పరిశ్రమ వర్గాల నుంచి పెరుగుతున్న డిమాండ్ ధరలు విజృంభించేలా చేస్తున్నదని వ్యాపారులు అంటున్నారు. అంతర్జాతీయ కారణాలతోనే దేశీయంగా బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయని బులియన్ మార్కెట్ వర్గాలు ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నాయి. ఈ నెలలో వడ్డీరేట్లను అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ తగ్గిస్తుందన్న అంచనా



లు, పెట్టుబడులు మారుతుండటం వంటివి రేట్లను ఎగదోస్తున్నట్టు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ పతనం అనిశ్చిత పరిస్థితులు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌లు సైతం గోల్డ్ మార్కెట్‌ను షేక్ చేస్తున్నాయి.

## లగ్జరీ ఈవీల ధరలకు రెక్కలు..!




న్యూఢిల్లీ: లగ్జరీ విద్యుత్తు ఆధారిత వాహనాల (ఈవీ)పై భారీగా పన్ను పెంచాలని వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) కమిటీ సిఫారసు చేసినట్టు ఓ ప్రభుత్వ డాక్యుమెంట్ ప్రకారం తెలుస్తున్నది. రూ. 20 లక్షల నుంచి రూ. 41 లక్షల వరకు ధర కలిగిన ఈవీలపై జీఎస్టీని 5 శాతం నుంచి 18 శాతానికి పెంచాలని, రూ. 41 లక్షలకుపైగా ధర కలిగిన ఈవీలపై 28 శాతం జీఎస్టీ వేయాలని సదరు ప్యానెల్ సూచించినట్టు సమాచారం. అయితే కొత్త జీఎస్టీ విధానంలో 28 శాతం స్లాబును తొలగించాలన్న యోచన ఉండటంతో.. కమిటీ సిఫారసులకు ఆమోదం లభిస్తే రూ. 41 లక్షలకుపైగా ధర కలిగిన ఈవీలు 40 శాతం స్లాబులోకి వెళ్లడం ఖాయంగా కనిపిస్తున్నది. దీంతో దేశీయ మార్కెట్‌లో టెస్లా, మెర్సిడెస్ బెంజ్, బీఎండబ్ల్యూ, ఆడీ, బీవైడీ తదితర ఈవీల తయారీ సంస్థల అమ్మకాలు పెద్ద ఎత్తునే ప్రభావితమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

పైగా ప్రస్తుతం మెజారిటీ కంపెనీల వాహనాలన్నీ భారత్‌లో కంటే విదేశాల్లో తయారై దేశీయ మార్కెట్‌లోకి దిగుమతి అవుతున్నవే. ఈ క్రమంలో పన్ను పోటు తప్పదన్న అభిప్రాయాలు పరిశ్రమ వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. కాగా, బుధ, గురువారాల్లో జీఎస్టీ కౌన్సిల్ సమావేశం అవుతున్నది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన ఈ భేటీ జరుగుతుంది. ఈ సందర్భంగా స్లాబుల తగ్గింపు, ఆయా వస్తూత్పత్తులపై పన్ను రేట్ల సవరణ తదితర కీలక అంశాలపై చర్చించి ఓ నిర్ణయం తీసుకోవచ్చని చెప్తున్నారు.ప్రస్తుతం దేశీయ ఎలక్ట్రిక్ కార్ మార్కెట్‌లో టాటా మోటర్స్ వాటా 40 శాతంగా ఉన్నది.

ఆ తర్వాత మహీంద్రా 18 శాతంతో రెండో స్థానంలో ఉన్నది. బీవైడీ, బెంజ్, బీఎండబ్ల్యూ, ఆడీ తదితర సంస్థలన్నీ ఆ తర్వాత ఉండగా, టెస్లా ఇప్పుడిప్పుడే మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నది. నిజానికి అధిక పన్నులు వేస్తున్నారనే ఎలాన్ మస్క్.. భారతీయ మార్కెట్‌కు ఇన్నాళ్లూ టెస్లాను దూరం పెట్టారు. అయితే కేంద్రం నుంచి భరోసా రావడంతో ఎట్టకేలకు ఇక్కడ బుకింగ్స్‌ను మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలో జీఎస్టీ పెంపు ప్రతిపాదనలు ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నాయి.

## పారదర్శకతను పెంచి, సంక్లిష్టతలను తగ్గించడానికే జీఎస్టీ సంస్కరణలు

వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) సంస్కరణలకు సంబంధించి కౌన్సిల్ సమావేశం నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. జీఎస్టీ సంస్కరణలు ఆర్థికవ్యవస్థలో మరింత పారదర్శకత ఉంటుందని, ఈ పన్ను చట్టంలోని సంక్లిష్టతల భారాన్ని తగ్గిస్తాయని, చిన్న వ్యాపారాలు సులభంగా వృద్ధిని సాధించే వీలుంటుందని అన్నారు. మంగళవారం తమిళనాడులోని చెన్నైలో జరిగిన సిటీ యూనియన్ బ్యాంక్ 120వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో ఆర్థిక మంత్రి మాట్లాడుతూ.. బ్యాంకులు క్రెడిట్‌ను విస్తరించడమే కాకుండా, నమ్మకం, సాంకేతికత, పారదర్శకత ద్వారా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఊతం ఇవ్వాలని పిలుపునిచ్చారు. అన్ని బ్యాంకులు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈలు) సకాలంలో, అవసరాలకు అనుగుణంగా నిధులను అందించాలని, బ్యాంకింగ్ సేవలు లేని వారిని దాని పరిధిలోకి తీసుకురా వాలని ఆమె కోరారు. దేశ నిర్మాణంలో ప్రైవేట్ రంగ బ్యాంకుల కీలక పాత్రను ప్రస్తావిస్తూ, షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు ఆస్తి నాణ్యతలో గణనీయంగా మెరుగుపడ్డాయని, స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏలు) దశాబ్ద కనిష్ట స్థాయి 2.3 శాతం వద్ద ఉన్నాయని



అన్నారు. ప్రస్తుతం ఉన్న సవాళ్ల మధ్య మన బ్యాంకులు దీన్ని సాధించడం గొప్ప విషయమని తెలిపారు. ఈ క్రమంలో నిబంధనలను సరళీకృతం చేయడం, సంక్లిష్ట ఖర్చులను తగ్గించడం, స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లకు మరింత అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను నిర్మించే లక్ష్యాలతో తదుపరి తరం సంస్కరణలను తీసుకొచ్చామని పేర్కొన్నారు.

## చివరిగంటలో అమ్మకాలు.. భారీగా నష్టపోయిన స్టాక్ మార్కెట్లు

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్ల ప్రారంభ లాభాలు ఆవిరైపోయాయి. చివరి గంటలో మదుపరులు అమ్మకాలకు మొగ్గుచూపడంతో సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. జీఎస్టీ కౌన్సిల్ సమావేశాల నేపథ్యంలో బ్యాంకింగ్, వాహన రంగ షేర్లు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి. ఫలితంగా ప్రారంభంలో 700 పాయింట్లకు పైగా పెరిగిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్‌కు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలు నష్టాల్లోకి నెట్టింది. చివరకు మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 206.61 పాయింట్లు కోల్పోయి 80,157.88 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ 45.45 పా యింట్లు కోల్పోయి 24,579.60 వద్ద స్థిరపడింది.సూచీల్లో మహీంద్రా అండ్‌మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, కొటక్ మహీంద్రా బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, టాటా మోటర్స్, ఎల్‌అండ్‌టీ, ట్రెంట్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీఎస్బీఐ, టాటా స్టీల్, హెచ్‌యూఎల్, రిలయన్స్, బీఈఎల్, టెక్ మహీంద్రా, ఐటీసీ, టీసీఎస్ షేర్లు లాభాల్లో ముగిశాయి. రంగాలవారీగా చూస్తే బ్యాంకింగ్, టెలికం, ఆర్థికసేవలు, టెక్నాలజీ, కన్జ్యూమర్ డ్యూరబుల్ రంగ షేర్లు నష్టపోగా..పవర్, యుటిలిటీ, ఎఫ్ఎంసీజీ, మెటల్, రియల్టీ, ఎనర్జీ రంగ షేర్లు లాభాల్లో ముగిశాయి.దేశీయ కరెన్సీ మరింత బలహీనపడింది.

## కొనుగోళ్ల మద్దతుతో..



ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాల్లో ముగిశాయి. ఐటీ, ఆటో, కన్జ్యూమర్ డ్యూరబుల్స్ షేర్లకు మదుపరుల నుంచి లభించిన కొనుగోళ్ల మద్దతుతో సూచీలు వరుస నష్టాల నుంచి కోలుకున్నాయి. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో దేశ జీడీపీ వృద్ధిరేటు 7.8 శాతంగా నమోదవడం మదుపరులను ఉత్సాహపర్చింది. దీంతో ఉదయం ఆరం భం నుంచీ మార్కెట్లు లాభాల్లోనే కదలాడాయి. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 554.84 పాయింట్లు లేదా 0.70 శాతం పెరిగి 80,364.49 వద్ద నిలిచింది. ఒకానొక దశలో 597.19 పాయింట్లు పుంజుకున్న ది. నిఫ్టీ సైతం 198.20 పాయింట్లు లేదా 0.81 శాతం అందుకుని 24,625.05 వద్ద స్థిరపడింది. అంతకుముందు 3 రోజులు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌లతో ఈక్విటీ మార్కెట్లు నష్టాలకే పరిమితమైన విషయం తెలిసిందే. ఆసియా మార్కెట్లలో చైనా, హాంకాంగ్ సూచీలు లాభాల్లో.. దక్షిణ కొరియా, జపాన్ సూచీలు నష్టాల్లో ముగిశాయి.

## యూపీఐ లావాదేవీల రికార్డు




న్యూఢిల్లీ,: యూపీఐ లావాదేవీలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. గత నెలలో 20 బిలియన్ల లావాదేవీలు జరిగినట్టు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) వెల్లడించింది. విలువ పరంగా చూస్తే రూ. 24.85 లక్షల కోట్లుగా నమోదైంది. జూలై నెలలో నమోదైన రూ. 25.08 లక్షల కోట్ల కంటే ఇది తక్కువగా నమోదుకావడం విశేషం. అలాగే మే నెలలో రికార్డు స్థాయి రూ. 25.14 లక్షల కోట్ల లావాదేవీలు జరిగాయి. క్రితం ఏడాది ఇదే నెలలో నమోదైన రూ. 20.60 లక్షల కోట్ల లావాదేవీలతో పోలిస్తే మాత్రం 21 శాతం పెరిగాయి. సరాసరిగా గత నెలలో రోజుకు రూ. 80,177 కోట్ల యూపీఐ లావాదేవీలు జరిగాయని ఎన్‌పీసీఐ తాజాగా వెల్లడించింది. దేశంలో ప్రస్తుతం జరుగుతున్న డిజిటల్ లావాదేవీల్లో 85 శాతం యూపీఐ ద్వారా జరుగుతుండటం విశేషం.

## సీనియర్ సిటిజన్లకు ఎయిర్ ఇండియా భారీ ఆఫర్





ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్‌ఇండియా సీనియర్ సిటిజన్లకు భారీ ఆఫర్ ప్రకటించింది. 60 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసున్న ప్రయాణికులకు ఇది వర్తిస్తుందని, దీని ద్వారా వారు విమాన ప్రయాణాన్ని మరింత సరసమైన ధరలో, సౌకర్యవంతంగా ఆస్వాదించవచ్చని కంపెనీ తెలిపింది. సీనియర్ సిటిజన్లు ఇప్పుడు దేశీయ, అంతర్జాతీయ విమానాలలో ప్రత్యేక రాయితీలు, అదనపు లగేజీ, సులభంగా బుకింగ్ చేసుకునే ఆప్షన్లు పొందవచ్చు. సీనియర్ సిటిజన్లు ఎయిర్‌ఇండియా వెబ్‌సైట్, మొబైల్ యాప్, విమానాశ్రయ కౌంటర్లు లేదా ఎక్కడైన టికెట్ బుకింగ్ సమయంలో 'కన్సెషన్ టైప్' ట్యాబ్ కింద 'సీనియర్ సిటిజన్' ఎంపికను ఎంచుకోవడం ద్వారా డిస్కౌంట్ పొందవచ్చు. బుకింగ్, చెక్-ఇన్ సమయంలో పుట్టిన తేదీతో చెల్లుబాటు అయ్యే ప్రభుత్వం జారీ చేసిన ఫోటో ఐడీ చూపించాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా ఎయిర్‌ఇండియా తన అన్ని దేశీయ, అంతర్జాతీయ విమానాలలో ఈ ఆఫర్ అందిస్తోంది. అయితే, ఇది భాగస్వామ్య ఎయిర్‌లైన్స్ నిర్వహించే కోడ్‌షేర్ విమానాలకు వర్తించదు. అలాగే, డిస్కౌంట్లు సీట్ల లభ్యత, ప్రతి క్యాబిన్ తరగతి ఛార్జీ నియమాలకు లోబడి ఉంటాయి.ఎయిర్‌ఇండియా వెల్లడిచిన వివరాల ప్రకారం, అంతర్జాతీయ రూట్లలో టికెట్ బేస్ ధరపై 10 శాతం రాయితీ ఇస్తోంది. ఎకానమీ, ఫస్ట్‌క్లాస్ వరకు అన్ని కేబిన్లకు ఇది అమలవుతుంది. ఒకసారి ప్రయాణ తేదీని మార్చుకోవచ్చు.

## మరింత చౌకగా భారత్‌కు రష్యా ముడిచమురు

ఓవైపు రష్యాతో చమురు వాణిజ్యాన్ని తగ్గించుకోవాలని భారత్‌పై అమెరికా ఒత్తిడి చేస్తున్నది. అయితే అమెరికా బెదిరింపులు, విమర్శలు కొనసాగుతున్నప్పటికీ, భారతీయ చమురు కంపెనీలకు రష్యా ముడి చమురు మరింత చౌకగా లభిస్తోంది. రష్యా గ్రిడ్ నుంచి చమురు ఆఫర్ పొందిన వ్యక్తులు దీని గురించి వెల్లడిస్తూ.. ఇటీవల బ్రెంట్ చమురు కంటే 3-4 డాలర్లు తక్కువకే లభించినట్టు చెప్పారు. ఇవే ధరలు సెప్టెంబర్ ఆఖరి వారంతో పాటు అక్టోబర్ నెల సరఫరాకు కూడా వర్తిస్తుంది. గతవారం రష్యాకు చెందిన ఉరల్స్ గ్రేడ్ చమురు బ్యారెల్‌కు 2.5 డాలర్ల తక్కువకే వచ్చింది. అంతకుముందు జూలైలోనూ 1 డాలర్ డిస్కౌంట్‌తో చమురు లభించింది.



# బహుముఖ నైపుణ్యంతో బోధిస్తారు



'చీమను చూసి క్రమశిక్షణ.. భూమిని చూసి ఓర్పు.. చెట్టును చూసి ఎదుగుదల.. ఉపాధ్యాయుడిని చూసి సుగుణాలు నేర్చుకో..' అని అంటారు పెద్దలు. ఇది అక్షరాల నిజం చేస్తున్నారామె. విద్యార్థి కేంద్రంగా బోధన జరిపిస్తూ, తరగతి గదిలో ఎంతమంది ఉంటే అంతమందీ ఉత్తీర్ణత సాధించటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నా రామె. డ్రాపౌట్స్ లేకుండా పాటుపడుతూ, బాలికా విద్యకు నిరంతరం ప్రోత్సాహాన్ని అందిస్తున్నారు. ప్రతి విద్యార్థి అన్ని రంగాల్లో ఆల్‌రౌండ్ అభివృద్ధి జరగాల్సిందేనంటూ ప్రధానోపాధ్యాయురాలిగా ఆమె అందుకవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నారు. చదువే కాదు.. సంస్కారం, సమాజం పట్ల బాధ్యత, ఆరోగ్యం, పర్యావరణం, ప్రాపంచిక విషయాలపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తూ బాలికలు ఉన్నత విద్యకు వెళ్లేలా నిరంతరం ప్రోత్సహిస్తున్నారు. ఆమె మాదాబత్తుల తిరుమల శ్రీదేవి. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు-2025కు ఎంపికైన ఆమె సెప్టెంబర్ 5న రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డును అందుకోబోతున్నారు. విశాఖపట్టణం జిల్లా భీమిలి మండలం భీమునిపట్నంలోని పండిత నెహ్రూ గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూలులో ప్రధానో పాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. ఆమె పుట్టింది మండల కేంద్రమైన తగరపువలసలో. ఒకటి నుంచి పదో తరగతి వరకూ భీమునిపట్నం లోనూ, బిఎస్సీ హోం సైన్స్ (రూరల్)ను ఆచార్య ఎన్జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలోనూ, బిఇడి, మాస్టర్ డిగ్రీని ఆంధ్రా యూనివర్శిటీలో పూర్తిచేశారు. 2001 డిఎస్సీ ద్వారా ఫిబ్రవరి 23, 2001న స్కూల్ అసిస్టెంట్ (బయాలజీ)గా విశాఖపట్ట ణంలోని ఎంవిడిఎం హైస్కూల్‌లో విధుల్లో చేరారు. అక్కడి నుంచి బదిలీపై విశాఖపట్టణంలోని కెడిపిఎం హైస్కూలుకు 2022 డిసెంబర్ 22న వచ్చారు. అనంతరం అక్కడే ప్రధానోపాధ్యాయురాలిగా ఉద్యోగోన్నతి పొందారు. ప్రస్తుతం భీమునిపట్నం పండిత నెహ్రూ జివిఎంసి హైస్కూలులో పనిచేస్తున్నారు.

జాయ్‌ఫుల్ లెర్నింగ్: సైన్స్ టీచర్‌గా పనిచేసిన ప్రతి పాఠశాలలోనూ జాయ్‌ఫుల్ లెర్నింగ్‌కు ప్రాధాన్యత ఇస్తూ వచ్చారు. విద్యార్థులతో సన్నిహి తంగా మెలుగుతూ టీచరుగానే కాకుండా శ్రేయోభిలాషిలా మెలుగు తారు. పాఠ్య, పాఠ్యేతర అంశాలను బోధనోపకరణాలతో బోధిస్తారు. పాఠం చెప్పటమే కాకుండా సందేహాల నివృత్తికి ప్రతిఒక్కరికీ అవకా శం ఇస్తారు. చదువులో వెనుకబడిన వారిని అలానే వదిలేయకుండా తన తరగతి గదిలో ఉన్న వారంతా తనకు సమానమే అనే భావనతో మెలుగుతారు. తద్వారా పిల్లలకు ఎలాంటి ఒత్తిడి లేకుండా ఉంటోంది. సందేహాలను నివృత్తి చేసుకోవటానికి, ప్రశ్నలు అడగటానికి, ఎలాంటి సందేహాన్నైనా చెప్పటానికి ప్రాధాన్యత ఇస్తారు. అందరూ బృంద చర్చల్లోనూ, విడిగానూ ఎంతో సంతోషణాత్మకంగా పాల్గొంటుంటారు.

బోధనంతా టెక్నాలజీతోనే: ఎన్‌సిఇఆర్‌టి, ఎస్‌సిఇఆర్‌టిల గైడ్‌లెన్స్‌కు అనుగుణంగా ఐసిటి పద్ధతిలో విద్యాబోధనకు ప్రాధాన్యత ఇస్తున్నారు. తను పనిచేసే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు హోం వర్కులను టీచర్లకు ఈ మెయిల్ ద్వారా పంపుతారు. పరీక్షలు ఆన్‌లైన్‌లో రాస్తారు. తోటి విద్యార్థులతో సమాచారం ఇచ్చి పుచ్చుకోవాలన్నా ఇంటర్నెట్ ద్వారానే చేస్తారు. పాఠశాలలో డిజిటల్ క్లాస్‌రూమ్‌లతో ఇది సాధ్యమ య్యేలా ఆమె కృషిచేస్తున్నారు. ఒత్తిడిలేని విద్యాబోధనకు 'జాయ్ ఫుల్ లెర్నింగ్'ను ప్రోత్సహిస్తున్నారు.

ఆదర్శప్రాయం: దేశంలోని పలు స్మార్ట్ సిటీల నుంచి సిటీ కమిషనర్లు, పలు కంపెనీల సిఇఒలు ఈ పాఠశాల లో జరుగుతున్న ఇ-తరగతులను వచ్చి స్వయంగా పరిశీలించి వెళ్లారు. ఇంటర్నెట్ వినియోగం ద్వారా డాక్యుమెంటరీ రూపకల్పన చేసి దానిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బోధనలు చేస్తున్నారు. తెలుగు, ఇంగ్లీషు, హిందీ దినోత్సవాలు, ఇతర జాతీయ నాయకుల వర్ధంతి, జయంతుల కార్యక్రమాలకు ఐఎఎస్ అధికారులను ఆహ్వానిస్తూ సందేశాలు ఇచ్చేలా చేస్తున్నారు.

పర్యావరణ పరిరక్షణలోనూ: అడవులను నరకటం ఆపేయాలనీ, ప్లాస్టిక్ వాడకం వద్దనీ, జ్యూట్ బ్యాగులు మేలంటూ పలు అవగాహనా ర్యాలీలు సైతం నిర్వహించారు. పర్యావరణానికి విఘాతం కల్గించే జల, వాయి కాలుష్యాలు-వాటి తీవ్ర పరిణామాలను తెలియ జేసేలా తమ పాఠశాల ఆధ్వర్యంలో గతంలో విశాఖ పట్టణంలోని బీచ్‌రోడ్డు లో మూడురోజుల పాటు నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ ఆద్యంతం ఆకట్టు కుంటుంది. విద్యార్థినీ విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టు అంశాలు, నమూనాలు, చార్టులను వేలాది మంది నగర ప్రజలు తిలకించి విద్యార్థుల విజ్ఞానాన్ని అభినందించారు. ఇవేకాకుండా ఉష్ణతాపానికి కారణాలు, అకాల వరదలు, వర్షాలు, తుఫాన్లు, వడగాల్పులకు కారణాలను తెలియజేస్తూ రూపొందించిన చార్టులు కూడా ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. భవిష్యత్తు తరాలు ఎదుర్కొనబోయే ఉపద్రవాల గురించి విద్యార్థులు తెలియజేసిన అంశాలు ఆలోచింపజేసేలా ఉన్నాయని అభినందించారు.

వ్యర్థాలతో బుల్లిరోబోలు: ఇళ్లల్లో నిరుపయోగంగా ఉంటే చిన్నపాటి ఆడుకునే కార్లు, వాచ్‌లలోని బ్యాటరీలు, ఇతర ఇనుప పనిముట్లు ఉపయోగించి ఉపాధ్యాయిని శ్రీదేవి ఇచ్చిన గైడ్‌లైన్స్‌లో పిల్లలు తయారుచేసిన చిట్టిరోబోలు కూడా బాగా ఆకట్టుకుంటున్నాయి. బుడి బుడి అడుగులతో రోబో నడుస్తుండటంతోపాటుగా హాలో హాలో అంటూ చేస్తున్న పిలుపులు చూపరు లను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. అవార్డులు: జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు (స్కూల్ ఎడ్యుకేషన్). రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు (సావిత్రీభాయిపూలే- రాష్ట్రప్రభుత్వం ద్వారా). రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయిని అవార్డు (స్కూల్ ఎడ్యుకేషన్). గ్లోబల్ ఎస్‌డిజి గ్లోబల్ ఉమెన్ ఐకానిక్ అవార్డు (ఐఇఎల్‌టిఎ ఇండియా). ఎక్సెంప్లరీ చేంజ్ మేకర్ అవార్డు -జివిఎంసి. మెరిటోరియస్ అవార్డు (నూరుశాతం ఫలితాల సాధనకు). సమాజ హితం కోరుతూ: పర్యావరణ పరిరక్షణలో భాగంగా అడవులు, చెట్లను కాపాడాలని పలు ఆర్టికల్స్, కవితలు రాశా. అనాథాశ్రమాల్లోని పిల్లలకు అల్పాహారం, పుస్తకాలు వంటివి పంపిణీ చేస్తున్నాం. బాలిక విద్య ఆవశ్యకతను తల్లిదండ్రులు గుర్తించేలా అవగాహనా కార్యక్రమాలు కొనసాగిస్తున్నాం. క్యాన్సర్‌పై అవగాహనా ర్యాలీలుపింక్ రన్‌లను నిర్వహించాం.డాక్టర్లతో ఆరోగ్యం, ఆహారం, యోగాపై అవగాహనతో పాటుగా లైఫ్‌స్కిల్స్ నేర్పిస్తున్నాం. ఆలిం డియా రేడియోలో పోషకాహార విషయాలపై తరచుగా ప్రసంగాలు ఇస్తున్నా. మహిళలు, కౌమార దశలోని బాలికలు, యువతులు ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపైనా సందేశాలు ఇచ్చా. స్వచ్ఛంద సంస్థలతో కలిసి పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం



## ఉప్పొంగుతున్న యమునా నది

న్యూఢిల్లీ: గత కొన్ని రోజులుగా ఉత్తరాదిలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలు, వరదల కారణంగా యమునా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. హరియాణాలోని మయునానగర్‌లోని హత్నికుండ్ బ్యారేజీ వద్ద నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతుండడంతో అధికారులు గేట్లు- ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో దిల్లీలోని యమునా నది డేంజర్ మార్క్ దాటి ప్రవహిస్తోంది. ఇళ్లల్లోకి వరద నీరు చేరుతుండడంతో యమునా తీర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలకు వరద హెచ్చరికను జారీ చేశారు. తెల్లవారుజామున యమునా నది 205.33 మీటర్ల డేంజర్ మార్క్ దాటడంతో దేశ రాజధానిలో భారీ వరదలు పోటెత్తే అవకాశం ఉందని దిల్లీ ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది.

లోతట్టు ప్రాంతాల ప్రజలు వెంటనే ఖాళీ చేసి, ప్రభుత్వం ఏర్పాటు-చేసిన సహాయక శిబిరాలకు చేరుకోవాలని సూచించింది. సోమవారం హరియాణాలోని హత్నికుండ్ బ్యారేజీ నుంచి మూడు లక్షలకు పైగా క్యూసెక్కులు విడుదల చేయడంతో నీటిమట్టం పెరిగినట్లు-తెలుస్తోంది. హత్నికుండ్ నుంచి విడుదలయ్యే నీటివల్ల సాధారణంగా 36 నుంచి 48 గంటల్లో నగరం మొత్తం వరదల్లో చిక్కుకుపోయే ప్రమాదం ఉందని.. పరిస్థితులను పర్యవేక్షించడానికి దిల్లీ యంత్రాంగం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేఖా గుప్త పేర్కొన్నారు. మరోవైపు మంగళవా రం సాయంత్రంలోగా యమునా నది 206 మీటర్ల ఎత్తుకు చేరుకోవ చ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. దీంతో పలు కార్యాలయాలు తమ ఉద్యోగులను ఇంటి నుంచే పని చేయాలని సూచించాయి. పలు పాఠశాలలు ఆన్‌లైన్ తరగతులను నిర్వహిస్తున్నట్లుపేర్కొన్నాయి. భారీ వర్షాలకు వరద నీరు పో-టె-త్తడంతో దిల్లీ రోడ్లు జలమయమయ్యాయి. దిల్లీ-జైపుర్ హైవేపై 7-8 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయ్యింది. దాదాపు 3 గంటలకు పైగా ప్రయాణికులు ట్రాఫిక్‌లో చిక్కుకొని తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో ప్రతిపక్షాలు దిల్లీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

## మహిళల ఆర్థికంగా ఎదగడమే మా లక్ష్యం

### మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్





**జమ్మికుంట, తెలంగాణ దిశ :** మహిళలు ఆర్థికంగా అభివృద్ధే చెందాలని, రాష్ట్ర ప్రభుత్వం కోటి మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఉద్దేశంతో మహిళలు ఆర్థిక లావాదేవీలను పెంచుకుంటూ,వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని పెంచడానికి మహిళా సంఘాలు ముందుండి నడుస్తున్నాయని కమిషనర్ మహమ్మద్ అయాజ్, అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా పట్టణ సమాఖ్య మహాసభ ఒక ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, ఏడిఏంసి మల్లీశ్వరి, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు రాణి,లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్, మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారని, పట్టణ జనాభాలో మహిళలు మహిళ సంఘాలలో ఉన్నారని, వారు సొంత కాళ్లపై నిలవడానికి, వారు ఆర్థికంగా ఎదగడానికి సొంతంగా తీసుకున్న లోన్ లతో కొత్త వ్యాపారం చేసి, ఆర్థికంగా ఎదుగుతు న్నారని, మహిళలు తయారు చేస్తున్న వస్తువులకు ఎలాంటి పబ్లిసిటీ లేకపోవడం వల్ల వెనుకబడుతున్నారని, ఇప్పుడు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్ లో మహిళలు తయారు చేసిన వస్తువులు,వారు వాడే వస్తువులను స్వయంగా అడిగి తెలుసుకున్నామని ఆయన తెలిపారు. మహిళ సంఘ సభ్యురాలుగా ఉన్న ప్రతి ఒక్కరు దానిని పబ్లిష్ చేయాలని అయన తెలిపారు. మహిళ సంఘ సభ్యురాలుతీసుకున్న లోన్ ను సద్వినియోగం చేసుకొని, కొత్త వ్యాపారాన్ని ప్రారంభించి, ఆర్థికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ముందుగా జీవితాన గెలుపొందిన ప్రార్థన గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, పట్టణ సమాఖ్య కార్యదర్శి మౌనిక, కోశాధికారిగీతా, సి.ఎల్.అర్పిలు జ్యోతి, మంజుల, అర్పిలు, ఓబీలు, సంఘ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## సమస్యల పరిస్కారం కోసం తహసీల్దార్ కు వినతిపత్రం




**జయశంకర్ భూపాలపల్లి, తెలంగాణ దిశ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదే వపూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో మహాదేవపూర్ మండల సమస్యాల పరిష్కారం కోసం ఆర్ఐ కి వినతిపత్రం సమర్పించారు. ,అనంతరం మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ మాట్లాడుతూ... మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ సామజిక హాస్పిటల్‌ను 30పడకల నుండి 50పడకలకు పెం చాలని,అన్నారం బ్యారేజ్ బ్యాక్ వాటర్ కారణంగా పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించి, మళ్ళీ ఇలాంటి పరిస్థితి రాకుండా శాశ్వత పరిస్కారం చూపాలని, మహాదేవపూర్ మండల కేం ద్రంలో మోడల్ స్కూల్ ఏర్పాటు చెయ్యాలని, మండల కేంద్రంలోని బస్సు స్టాండ్ నుండి శివాజీ చావుక్ వరకు రోడ్ వెడల్పు చేసి సెంటర్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చెయ్యాలని, బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేసి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని, అభివృద్ధి దూరమవుతున్న గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించాలని, యూరియా కొరత ఇబ్బంది పడుతున్నారు రైతులకు వెంటనే యూరియా నిలువలను అ ందుబాటులోకి తీసుకురావాలని,కొత్త పింఛన్ల విషయం ప్రభుత్వంనిర్ల క్ష్యంవైఖరి వీడి వెంటనే కొత్త పింఛన్ మంజూరు చేయాలని,కౌలు రై తుకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం తమ మాట నిలబెట్టుకో వాలని, రాష్ట్రంలోనీ ప్రతి మహిళకు నెలకి 2500రూపాయల మహాలక్ష్మి పథకం వెంటనే అమలు చేయాలని, వికలాంగులకు రు.6000మరియు చేయూత పింఛన్‌లు రు. 4000రూ పాయలుఫించన్ వెంటనే అమలు చెయ్యాలని, ఇందిరమ్మ ఇండ్ల విష యంలో కేవలం మండలంలోని ఒక పైలట్ గ్రామమే కాకుండా అన్ని గ్రామాల్లో ఈ పథకం అమలు చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో, వెంటనే స్పందించి మా డిమాండ్లను నెరవేర్చాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆకుల శ్రీధర్, మాజీ మండల అధ్యక్షులు, దాడిగేలా వెంకటేష్, ఆడప లక్ష్మీనారాయణ, కొక్కు రాకేష్, నేన్నాల రాకేష్, హరీష్,కార్యకర్తలు పాల్గొన్నారు

## అమలుగాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్

### - మండల కన్వీనర్ తాటికొండ శంకర్


**కమాన్ పూర్, తెలంగాణ దిశ :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కమాన్ పూర్ మండలంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా కార్యకర్తలు నాయకులు, కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తాటికొండ శంకర్ అన్నారు మండలంలోని రొంపికుంట గ్రామం లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.అనంతరం బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రావడం కోసం అమలు గాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని అన్నారు. 6 గ్యారంటీలు ఎప్పుడు అమలు చేస్తారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. 420 హామీలు అమలు చేస్తామని వాగ్దానాలు ఇచ్చిన కాంగ్రెస్ మోసం చేసిందని ధ్వజమెత్తారు. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే ఇప్పటికీ ప్రజలకు అందుతున్నా యని, కొత్తగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందేమీ లేదని అన్నారు.




మంత్రి శ్రీధర్ బాబు గారు కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట గ్రామాన్ని ఇందిరమ్మ ఇండ్ల ఫెయిలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న సందర్భంగా పార్టీలకు అతీతంగా ఇండ్లను ఇవ్వాలని, అర్హులందరికీ ఇండ్లను అందేలా చూడాలని, అభివృద్ధి పై కృషిచేయాలనీ డిమాండ్ చేసారు. రైతుల యూరియా కోసం ఆనాటి రోజులు కాంగ్రెస్ నాయకులు తీసుకొచ్చారని ఆరోపించారు.

బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వున్ననాడు పుట్ట మధు గారు రోడ్లు, భవనాలు, కమ్యూనిటీ హాల్స్, అనేక అభివృద్ధి పనులు చేసారని అన్నారు. రొంపికుంట సమస్యలపై కమాన్ పూర్ అధికారులను మరియు జిల్లా కలెక్టర్ గార్ల దృష్టికి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ తాటికొండ శంకర్, కమాన్ పూర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ చిందం తిరుపతి, కమాన్ పూర్ మండల యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, కమాన్ పూర్ మాజీ జెడ్పిటిసి మేకల సంపత్ యాదవ్, కమాన్ పూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, కమాన్ పూర్ మాజీ వైస్ ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్, పెంచికల్ పేట్ మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, మాజీ ఉప సర్పంచ్లు పోల్దాసరి సాయికుమార్, జాబు సతీష్, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కొయ్యడ రవి, చిగురు భూమయ్య, ఎద్దు రాజయ్య, బిఆర్ఎస్ నాయకులు పెండ్లి నారాయణ, కమ్మగోని భాస్కర్, పులిపాక రాయలింగు, కొయ్యడ కుమార్,

పల్లె నారాయణ, ఆకుల కుమార్, ఆకనపల్లి సుధాకర్, జంగిలి రాములు, చోప్పరి తిరుపతి, జంగిలి చంద్రయ్య, తాళ్ల కనకయ్య, ఐదాపు రాయమల్లు, తాటికొండ కనకయ్య, గన్నవరపు కొమరయ్య, కొయ్యడ రవి, తాళ్ల కనుకయ్య, గన్నేవరపు కనుకయ్య, జంగిలి శ్రీనివాస్, ఇట్టవేన మల్లయ్య, జంగిలి మొండి, ఎలాబోయిన రాంమూర్తి, తోట రాజ్ కుమార్ లు పాల్గొన్నారు





# నారీ రక్ష

రాత్రికి దానికంటూ ఒక అందం వుంది. ఒక ప్రత్యేకమైన గుర్తింపు వుంది. రాత్రిపూట కవిత్వం కురుస్తుంది. 'రాత్రి అందాలను ఎప్పుడూ అనుభవించనివాడు నిజమైన కవి/ కళాకారుడు కాలేడు' అంటారో రచయిత. రాత్రిపూట ప్రపంచం ఒక కలలా అనిపిస్తుంది. 'స్నానం చేసి తలారబోసినట్లు ఆకాశంలో నల్లటి చీకటి' అంటూ రాత్రి సౌంద ర్యాన్ని వర్ణిస్తాడు శీలా వీర్రాజు ఓ కథలో. లెక్కలేనన్ని ఆలోచనలు, చిత్రాలు, రూపకాలు, దుఃఖాలు, భయాలు రూపుదిద్దుకుంటాయి చీకటిలో. అర్ధరాత్రి ఆకాశం కింద ఫుట్‌పాత్‌లు రూపాంతరం చెందు తాయి. వెన్నెల వికసిస్తుంది. నల్లని తారు రోడ్లపై మృదువైన కిరణాలు నృత్యం చేస్తుంటాయి. అలసిన శరీరానికి, మనసుకు చంద్రుని వెలుగులో ఓదార్పు లభిస్తుంది. ఇంత అందమైన రాత్రి, స్త్రీలకు ఎందుకు చెడ్డదిగా, ప్రమాదకరమైనదిగా పరిగణించబడుతుంది? అమ్మాయిలు పురుషులతో సమానంగా ఎక్కడైనా స్వేచ్ఛగా జీవించగల ఈ సమాజంలో తమ కలలను సాకారం చేసుకోడానికి నిజంగా స్థలం లేదా? 'యత్ర నార్యస్తు పూజ్యంతే, రమంతే తత్ర దేవతాః' అంటూ మహిళలను దేవతలుగా పూజిస్తారు. అదే సమాజం.. నిజ జీవితంలో వారికి స్వేచ్ఛ, భద్రత, గౌరవం లేకుండా చేస్తున్నది. స్త్రీల పట్ల ఈ కపటత్వం ఎందుకు? పండు వెన్నెలయినా, వీధి దీపాలైనా రోడ్లను ప్రకాశవంతం చేస్తాయి. కానీ చాలామంది మహిళలకు ఈ చీకటి రాత్రులు కాళరాత్రిని తలపిస్తాయి. ఇంటికి వెళ్లే మార్గాన్ని భయం కబళించివేస్తుంది. జాతీయ వార్షిక నివేదిక మహిళల భద్రత సూచీ (ఎన్.ఎ.ఆర్.ఐ)-2025 ఈ విషయాన్ని ధృవీకరించింది. దేశంలోని 31 నగరాల్లో సర్వే చేసిన జాతీయ మహిళా కమిషన్ 'నారీ సూచీ-2025' నివేదికను విడుదల చేసింది. ప్రతి ముగ్గరిలో ఒకరు వేధింపులకు గురవుతుండగా, 40 శాతం మంది మహిళలు సురక్షితంగా లేమని ఫీలవుతున్నట్లు ఈ నివేదిక వెల్లడించింది. రాత్రి వేళల్లో ముఖ్యంగా ప్రభుత్వ రవాణా మార్గాల్లో, వినోద ప్రదేశాల వద్ద భద్రతకు సంబంధించిన అవగాహనలో తీవ్రమైన తగ్గుదల వుందని ఈ అధ్యయనం తెలిపింది. మహిళలకు రక్షణ లోపించిన నగరాల జాబితాలో దేశ రాజధాని ఢిల్లీ వుండటం గమనార్హం. నాణేనికి రెండోవైపు అన్నట్లు.. ఇంటి బయటే కాదు, ఇంట్లోనూ దాదాపు ఇలాంటి పరిస్థితే వుంది. అదనపు కట్నం కోసమో, అనుమానంతోనో, తనకన్నా ఎక్కువ సంపాదిస్తున్నదనో భార్యను హింసించడం, హతమార్చడం సర్వసాధారణంగా మారింది. 'భార్యాభర్తలన్నాక ఇదంతా మామూలే కదా%ొ%' అన్నాడు గ్రేటర్ నోయిడాలో భార్యను హత్యచేసిన తర్వాత.. విపిన్ భాటీ అనే ఓ ఘనాపాటి. దేశంలో ప్రతి నాలుగు నిమిషాలకు ఒక మహిళ హింసకు గురౌతోంది. దేశాభివృద్ధి కేవలం జీడిపి గణాంకాల్లో వస్తే చాలదు.. మన ఆలోచనా విధానంలో రావాలి. ఈ వికృత ధోరణులను పెంచి పోషిస్తోన్న వినిమయదారీ సంస్కృతికి అడ్డుకట్ట వేయాలి. 'మహిళ స్వేచ్ఛ.. హక్కు మాత్రమే కాదు, అది సమాజ ఆత్మకు శ్వాస' అంటారు సరోజిని నాయుడు. దేశంలో సామాజిక కట్టుబాట్లూ, సంప్రదాయాలు మహిళల్ని కట్టిపడేసినంతగా.. మగవాళ్లను పట్టించుకోవడం లేదు. 'విపిన్ భాటీ లాంటి వాళ్లుభార్యను హింసించడం మామూలే అన్న ధోరణిని చూసీ చూడనట్లుగా వుండటమో, చూసీ మౌనంగా వుండిపోవడమో అంటే, పరోక్షంగా మనమంతా ఈ నేరాలను సమర్థిస్తున్నట్లుగా, భాగస్వాములమైనట్లుగానో భావించాల్సిందే' అంటారో సామాజికవేత్త. ఐరాస చెప్పినట్లు.. మహిళలపై జరుగుతున్న హింసను మానవ హక్కుల ఉల్లంఘనగా పరిగణించాలి. సమాజంలో మహిళలపై హింసను ప్రేరేపిస్తున్న విష సంస్కృతి పట్ల ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపాలి. 'నేను ఆకాశాన్ని చేరుకున్నాను. కానీ, ప్రతి మహిళా భయంలేకుండా భూమిపైనడవగలగడం మరింత గొప్ప విజయమవుతుంది' అంటారు కల్పనాచావ్లా. మహిళ సురక్షితురాలు అయితేనేసమాజం సుసంపన్నం అవుతుంది. భవిత కాంతివంతమైతేనే, దేశ భవిష్యత్ ఉజ్వలమౌతుంది. తమ బిడ్డలకు రాత్రిపూట భయపడకుండా 'వెళ్లి చంద్రుడిని చూడండి, వెన్నెల్లో వీచే చల్లగాలిని ఆస్వాదించండి, స్వేచ్ఛగా జీవించండి' అని గర్వంగా చెప్పగలిగే పరిస్థితిని సృష్టిద్దాం.

## తాడిపత్రికి పెద్దిరెడ్డి



**అనంతపురం, తెలంగాణ దిశ :** తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి మరోసారి నియోజ కవర్గంలోకి అడుగు పెట్టాలని ప్రయత్నిస్తున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తనను తాడిపత్రి నియోజకవర్గంలోకి అడుగు పెట్టేందుకు పోలీసులు అనుమతించాలని కోరుతున్నారు. ఇప్పటి వరకూ తాను తాడిపత్రికి వెళ్లితీరతానని మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి చెబుతున్నారు. ఆయన హైకోర్టుకు వెళ్లారు. అక్కడ సింగిల్ బెంచ్ తాడిపత్రికి వెళ్లేందు కు అనుమతించినా తర్వాత డివిజన్ బెంచ్ కు పోలీసులు వెళ్లారు. పెద్దారెడ్డి తాడిపత్రికి వెళితే శాంతి భద్రతల సమస్య తలెత్తే అవకాశ ముందని చెప్పడంతో డివిజన్ బెంచ్ పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లేందుకు అనుమతిని నిరాకరించింది. గతంలో ఇచ్చిన సింగిల్ బెంచ్ ఉత్తర్వులపై స్టే విధించింది. తాడిపత్రిలో టీడీపీ, వైసీపీ పార్టీల మధ్య ఒక విధంగా ఘర్షణ వాతావరణం నెలకొంది. తాడిపత్రి నియోజకవ ర్గంలోకి వెళ్లేందుకు తనను అనుమతించకపోవడంపై పెద్దారెడ్డి అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. అధికారంలో ఉండి పోలీసులను అడ్డం పెట్టుకుని తనకు అడ్డుకుంటున్నారని పెద్దారెడ్డి ఆరోపిస్తున్నారు. గత ఎన్నికల్ల తనకు కూడా తాడిపత్రి ప్రజలు ఓట్లు వేశారన్న విషయాన్ని ఆయన గుర్తు చేస్తున్నారు. తాను తన సొంత ఇంటికి వెళ్లేందుకు అనుమతిని కూడా ఇవ్వకుండా పోలీసులతో కుమ్మక్కై ఈ ప్రభుత్వం నియంతలా వ్యవహరిస్తుందన్న ఆరోపణలను ఆయన నేరుగా చేస్తున్నా రు. ఈ సమయంలో పెద్దారెడ్డి సుప్రీంకోర్టు ఉత్తర్వులతో రెండు, మూడు రోజుల్లో తాడిపత్రికి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు అయితే తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మాత్రం పెద్దారెడ్డి తాడిపత్రికి వస్తే ఆయన బాధితులే అడ్డుకుంటారని హాట్ కామెంట్స్ చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో కేతిరెడ్డి పెద్దారెడ్డి అనేక అరాచకాలు, అక్రమాలు చేశాడని, గత ప్రభుత్వంలో కేతిరెడ్డి పెద్దారెడ్డి కోమటికుంట్లలో 180 ఎకరాలు ఆక్రమించుకున్నాడని, తాడిపత్రి అంటే తమకు ఒక దేవాలయం, తాడిపత్రి ప్రజలు తమకు దేవుళ్ళని అంటున్నారు. తాడిపత్రికి మంచి చేశాం కాబట్టే 40 ఏళ్లుగా ప్రజలు తమ కుటుంబాన్ని ఆశీర్వదిస్తున్నారని, గత ప్రభుత్వంలో చేసిన అరాచకాలపై మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని జేసీ ప్రభాకర్ రెడ్డి ఆరోపిస్తున్నారు. మొత్తం మీద మరోసారి తాడిపత్రి టెన్షన్ పోలీసులకు ఇబ్బందికరంగా మారనుంది.

# తలసరి లెక్కలు 'డొల్లేనా'?



**చర్చనీయాంశమైన రిజర్వ్‌బ్యారకు తాజా నివేదిక**

అమరావతి : రాష్ట్ర ప్రణాళిక శాఖ తలసరి ఆదాయం గణనీయంగా పెరిగిరదని, రానున్న కాలంలో నంబర్ వన్ స్థానానికి చేరుకురటామని చెబుతురడగా, తాజాగా రిజర్వ్ బ్యారకు ప్రకటిరచిన ఒక నివేదికలో మాత్రం రాష్ట్ర పరిస్థితి మెరుగ్గా లేదని తేలిపోయిరది. ప్రస్తుత ధరలు, నిలకడ ధరల గణారకాల్లో అనేక చిన్న రాష్ట్రాల కన్నా కూడా ఆరధ్రప్రదేశ్ వెనుకబడి ఉన్నట్లు తేలడం చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుత ధరలు, నిలకడ ధరల ఆధారంగా పలు రాష్ట్రాల్లో ఉన్న తలసరి ఆదాయ వివరాలను ఆర్‌బిఐ తన నివేదికలో వెల్లడిరచిరది. ఇరదులో ప్రస్తుత ధరల జాబితాలో ఎపి ఏడో స్థానంలో ఉరడగా, నిలకడ ధరల జాబితాలో ఏకంగా 13వ స్థానంలో కొనసాగుతురడడం ఆశ్చర్యం కలిగిస్తోరది. మరో తెలుగు రాష్ట్రమైన తెలంగాణ తలసరిలో ఉత్తమ ర్యారకులు నమోదు చేస్తురడగా, ఉత్తరాఖరడ్, సిక్కిం, పుదుచ్చేరి, మిజోరామ్, అరడమాన్ నికోబార్ వంటి చిన్న రాష్ట్రాలు కూడా మర రాష్ట్రం కన్నా మెరుగైన ర్యారకుల్లోనే కొనసాగుతున్నట్లు తేలిరది. ప్రస్తుత జాబితాలో ప్రస్తుత ధరలకు సంబంధిరచి ఆరధ్రప్రదేశ్ 2,65,240 రూపాయలతో ఏడో స్థానంలో ఉరడగా, నిలకడ ధరల జాబితాలో 1,41,609 రూపాయలతో 13వ స్థానంలో కొనసాగుతోరది. ఇతర రాష్ట్రాల పరిస్థితి గమనిస్తే కరంట్ ధరల జాబితాలో కర్నాటక 3,80,906 రూపాయలతో అగ్రస్థానంలో కొనసాగుతురడగా, పక్క రాష్ట్రమైన తెలంగాణ 3,79,751 రూపాయలతో రెరడో స్థానంలో కొనసాగుతురడడం విశేషర. తమిళనాడు, హర్యానా, పుదుచ్చేరి, ఉత్తరాఖండ్ రాష్ట్రాలు వరుసగా మూడు నురచి ఆరో స్థానాల్లో కొనసాగుతున్నాయి. ఇక కాన్‌స్టరట్ ధరల మేరకు సిక్కిర 2,92,339 రూపాయల తలసరితో అగ్రస్థానంలో ఉరడగా, ఢిల్లీ 2,71,490 రూపాయలతో రెరడో స్థానంలో ఉరడగా, తరువాత స్థానాల్లో ఛరడీఘర్, కర్నాటక, తమిళనాడు, హర్యానా, తెలంగాణ రాష్ట్రాలు ఉన్నాయి.

## ముళ్లపోదలు తొలగించిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

గోదావరిఖని , తెలంగాణ దిశ : జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం రెండవ రోజు కార్యక్రమాలలో భాగంగా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వాలంటీర్లు కార్యక్రమాధికారి డి శంకర్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ పీజీ కళాశాల మైదానంలో పెరిగిన ముళ్ళపొదలు, కలుపు మొక్కలు తొలగించారు అనంతరం బిజినెస్ కళాశాల ఆవరణలో సైబర్ నేరాలు, అప్రమత్తత అనే అంశంపై అవగాహన సదస్సు జరిగినది ఈ కార్యక్రమానికి గోదావరిఖని సైబర్ పోలీస్ స్టేషన్ వలయాధికారి కృష్ణమూర్తి హాజరై వాలంటీర్లకు
సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. అనవసరంగా వచ్చే ఫోన్ కాల్స్ ని నమ్మవద్దని ప్రస్తుతం జరుగుతున్న కొన్ని సంఘటనలు గురించి వివరించారు. సైబర్ నేరగాల వలలో పడి మోసపోయి పోలీస్ స్టేషన్ కి వచ్చిన వ్యక్తులు వారి సంఘటనల గురించి అవగాహన కల్పించారు

# ఇక ఆరుకిలోల బియ్యం...



నిజామాబాద్, : తెలంగాణ ప్రభుత్వం త్వరితగతిన కొత్త రేషన్ కార్డులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈక్రమంలో రేషన్ పంపిణీ ప్రక్రియను సెప్టెంబర్ 1వ తేదీ నుంచి తిరిగి ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రతి ఒక్కరికి నెలకు 6 కిలోల చొప్పున నిత్యావసర వస్తువులు అందించనున్నారు. ఇదివరకే జూన్ నెలలో మూడు నెలల రేషన్ పంపిణీ పూర్తయినందున.. మళ్లీ సెప్టెంబరు నుంచి సరఫరా షురూ అవుతోంది. అయితే.. ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేయని లబ్ధిదారులకు రేషన్ సదుపాయం తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు ప్రభుత్వ వర్గాలు ప్రకటించాయి. మేడ్చల్?మల్కాజిగిరి జిల్లాలో ఈ అంశంపై జిల్లా పౌర సరఫరా అధికారి శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటన రిలీజ్ చేశారు. అందులోని వివరాల ప్రకారం.. జిల్లాలో 5.37 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. వీటికి అనుబంధంగా దాదాపు 18.65 లక్షల లబ్ధిదారులు ఉన్నారు. అయితే ఇప్పటి వరకు ఈ-కేవైసీ ప్రక్రియను 13.19 లక్షల మంది మాత్రమే పూర్తిచేశారు. మిగిలిన వారు సెప్టెంబర్ నెల లోపు తప్పనిసరిగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన సూచించారు. చిన్నపిల్లలను (ఐదు సంవత్సరాల లోపు) ఈ ప్రక్రియ నుండి మినహాయించినట్లు తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారులు ఎటువంటి ప్రయాణం అవసరం లేకుండా, తమ సమీప రేషన్ షాప్ నుండే బయోమెట్రిక్ ఆధారంగా ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకునే అవకాశం కల్పిపించనట్లు స్పష్టం చేశారు. కేవైసీ చేయడం ద్వారా నకిలీ లబ్ధిదారులని గుర్తించి తొలగించడం, నిజమైన అర్హులకు న్యాయం చేయగలమని అధికారులు చెబుతున్నారు. అలాగే రేషన్ పంపిణీలో పారదర్శకతను పెంపొందించవచ్చని చెప్పారు. డిజిటల్ ఫింగర్ ప్రింట్ ఆధారంగా స్టోర్ చేసే డేటా ద్వారా భవిష్యత్తులో రేషన్‌తో పాటు ఇతర పథకాల ప్రయోజనాలు సులభంగా అందించవచ్చని వివరించారు. ఈ-కేవైసీ పూర్తి చేయని కుటుంబాలకు రేషన్ సౌకర్యం నిలిపివేసే అవకాశం ఉందని హెచ్చరిస్తూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ త్వరలోనే నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

# బుగులోని గుట్టలను టూరిజం హబ్ గా చేస్తాం

**-- రూ.160 లక్షలతో మెట్ల మార్గం, రెయిలింగ్, కోనేరు నుండి గుట్టపైకి మంచి నీటి సరఫరా పనులు**






**జయశంకర్ భూపాలపల్లి, తెలంగాణ దిశ :** నమ్మి కొలిస్తే కోరిన కోరికలు తీరుతా యని భక్తులు విశ్వసించే రెండో తిరుపతిగా పేరుగాంచిన బుగులో ని వెంకటేశ్వర స్వామి గుట్టలను టూరిజం హబ్ గా అభివృద్ధి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. అటవీ శాఖ నిధులు రూ.160 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బుగులోని వెంకటేశ్వర స్వామి గుట్టలను టూరిజం హబ్ గా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఇదివరకే జాతరకు వచ్చే అన్ని రోడ్లకు నిధులు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు. అట్టి పనులు గుత్తేదారు నిర్లక్ష్యంతో ఆలస్యం జరుగు తున్న మాట వాస్తవమేనన్నారు. పనులు మొత్తం త్వరితగతిన పూర్తి అయ్యేలా చూస్తానన్నారు. రూ.160 లక్షలతో మెట్లను విస్తరించడం, రెండు వైపులా రెయిలింగ్ ఏర్పాటు, భక్తులకు త్రాగునీటి కొరకు కోనేరు నుండి గుట్టపైకి మంచి నీటి సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మరిన్ని నిధుల కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, ఆ నిధులు కూడా మంజూరు అయితే జాతర లో అభివృద్ధి పనులు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంట పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, అధికారులు, గ్రామస్తులు ఉన్నారు.

# వాహనదారులకు ఆర్టీఏ మెసేజ్‌లు!

**విజయవాడ,తెలంగాణ దిశ :** "ఏపీలోని వాహనదారులకు ముఖ్యమైన గమనిక.. మీకు డ్రైవింగ్ లైసెన్స్ , వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్‌సీ) ఉందా.. అయితే వెంటనే అందులోని మొబైల్ నంబర్లను అప్‌డేట్ చేసుకోండి. ఆధార్ ధ్రువీకరణ ద్వారా సెల్ ఫోన్ నంబర్లను అప్‌డేట్ చేసుకోండి.." అంటూ ఏపీ రవాణా శాఖ నుంచి వాహనదారులకు మెసేజులు వస్తున్నాయి. ఆన్‌లైన్‌లో ఎవరికి వారే వ్యక్తిగతంగా ఈ పని చేసుకోవచ్చని.. ఇందుకోసం పోర్టల్‌ను సందర్శించాలని రవాణాశాఖ సంక్షిప్త సందేశాలు పంపిస్తోంది. ఆ పోర్టల్‌లో ఆర్‌సీ, లైసెన్సు వివరాలను మొబైల్ నంబరుతో అప్‌డేట్ చేసుకోవాలని సూచిస్తోంది. ఇదంతా ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం పరివాహన్ సేవ అనే పోర్టల్ అందుబాటులోకి తెచ్చిన సంగతి తెలిసిం దే. అన్ని రాష్ట్రాల రవాణాశాఖ సేవలను ఇందులోకి మారుస్తున్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి రవాణా శాఖ సేవలు ఈ ప్రగతి.ఓఆర్‌జీలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇందులోని వివరాలను కూడా పరివాహన్‌లోకి మార్చారు. అయితే కొన్ని డ్రైవింగ్ లైసెన్సులు, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ల వివరాలు అప్‌డేట్ కాలేదు. ఈ నేపథ్యంలో ఇలాంటి వాటిని వాహనదారులు సొంతంగా ఆధార్ ధ్రువీకరణ ద్వారా అప్‌డేట్ చేసుకోవాలని రవాణా శాఖ సూచిస్తోంది. మొబైల్ నంబర్లను అప్‌డేట్ చేసుకోవాలనుకుంటే వాహనదారులు ముందుగా పరివాహనసేవాస్ అనే పోర్టల్‌లోకి వెళ్లాలి.

ఆ తర్వాత పరివా హన్ పేజీలోకి వెళ్లాలి. ఆపేజీలో పలు రకాల సేవలు ఉం టాయి. అందులో ఏదో ఒక సేవ పైన క్లిక్ చేయగానే అప్‌డేట్ యువర్ మొబైల్ నంబర్ అంటూ స్క్రీన్ మీద వస్తుంది. ఇందులో వాహన్, సారథి అంటూ క్యూఆర్ కోడ్లు, వెబ్‌సైట్ లింకులు దర్శన మిస్తాయి. మొబైల్‌లో అప్‌డేట్ చేసుకునే వారు.. ఖీఖీ కోడ్ స్కాన్ చేసి అప్ డేట్ చేసుకోవచ్చు. కంప్యూటర్లు, ల్యాప్‌టాప్ ద్వారా అయితే లింక్‌లను క్లిక్ చేసి అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇక వాహన్, సారథి రెండింటిలోనూ వివరాలు ఇవ్వాల్సి ఉంటుంది. వాహన్‌లో అయితే.. వాహనాల ఆర్సీలను మొబైల్ నంబర్‌తో లింక్ చేసుకోవాల్సి ఉంటుంది.
రిజిస్ట్రేషన్, ఛాసిస్, ఇంజిన్ నంబర్ల వివరాలను నింపి.. ఆర్‌సీలోని వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత క్యాప్చా నమోదు చేసి..వ్యాలిడేట్ మీద క్లిక్ చేయాల్సి ఉంటుంది. అనంతరం ఆధార్ కార్డు నంబరు, ఆధార్ కార్డులో ఉన్నట్టుగానే పేరు నమోజు చేయాలి. మొబైల్ నంబరు నమోదు చేసి వెరిఫై మీద క్లిక్ చేయాలి. దీంతో మొబైల్ నంబరు.. ఆర్‌సీకి లింక్ అవుతుంది. అప్పటికే మొబైల్ నంబర్ లింక్ చేసినవారు మళ్లీ చేయాల్సిన అవసరం లేదు. మరోవైపు సారథిలో అయితే డ్రైవింగ్ లైసెన్సులను మొబైల్ నంబర్‌తో అప్‌డేట్ చేసుకోవాలి. డ్రైవింగ్ లైసెన్సు నంబరు, పుట్టినరోజు, ఇతరత్రా వివరాలు నమోదు చేయాలి. నమోదుచేసి.. ఆధార్ కార్డు వివరాలు ఎంటర్ చేస్తే..ఓటీపీ వస్తుంది. ఈ ఓటీపీని నమోదు చేసి సబ్మిట్ బటన్ నొక్కితే.. డ్రైవింగ్ లైసెన్సు వివరాలు మొబైల్ నంబర్‌తో లింక్ అవుతాయి. ఇలా చేస్తే భవిష్యత్తులో డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ బదిలీ సులువుగా ఉంటుందని అధికారులు చెప్తున్నారు

## మళ్లీ వాయిదా పడ్డ ఎస్జిఎఫ్ మంథని జోనల్ స్థాయి క్రీడా పోటీలు

**మంథని, తెలంగాణ దిశ :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరగాల్సిన మంథని జోనల్ స్థాయి క్రీడా పోటీలను వాయిదా వేశామని మంథని మండల విద్యాధికారి, ఎస్జిఎఫ్ జోన్ అధ్యక్షురాలు దాసరి లక్ష్మి, మంథని జోన్ కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్ లు తెలిపారు.
పరిస్థితులు అనుకూలించక ఎస్జిఎఫ్ డివిజన్ స్థాయి కబడ్డీ, కోకో, వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ క్రీడా పోటీలను నాలుగు మండలాల వ్యాయామ ఉపాధ్యాయులతో చర్చించి వాయిదా నిర్ణయం తీసుకున్నామని వారు తెలిపారు.
కబడ్డీ,ఖో-ఖో మరియు వాలీబాల్ మంథని జోనల్ స్థాయి ఆటలు మరియు అథ్లెటిక్స్ క్రీడలు నిర్వహిస్తామని వారు తెలిపారు. మంథని జోనల్ స్థాయిలోని వ్యాయామ ఉపాధ్యాయులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాలల క్రీడల పట్ల ఆసక్తి కలిగిన ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయులు అందరు సవరించిన తేదీలను గమనించి అందరికీ తెలిపాలని వారు కోరారు.




# సినిమా..

## రవితేజ 'మాస్ జాతర' టీజర్ రిలీజ్

మాస్ మహారాజ కథానాయకుడు రవితేజ నటిస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర'. శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రానికి భాను భోగవరపు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ చిత్రంలో రవితేజ రైల్వే పోలీస్‌గా కనిపించబోతున్నాడు. టీజర్‌లో 'నాకంటూ ఓ చరిత్ర ఉంది..' అంటూ మాస్ డైలాగ్‌తో అలరించాడు రవితేజ. ఇక ఈ సినిమాలో రైల్వే పోలీస్ పాత్రలో కనిపించబోతున్నాడు ఈ మాస్ హీరో.

## ప్రభాస్ అభిమానులకి గుడ్ న్యూస్..



ప్రభాస్ పెళ్లిగురించి ఎన్నో ఏళ్ళుగా అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ప్రభాస్ మాత్రం ప్రతి ఏడాది తన పెళ్లిని వాయిదా వేసుకుంటూ వస్తున్నాడు. హీరోయిన్ అనుష్కతో ప్రభాస్ ప్రేమలో ఉన్నాడని.. వీరిద్దరు త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నారంటూ జోరుగా ప్రచారాలు నడుస్తున్నాయి. అయితే దీనిని వారిద్దరు ఖండిస్తూనే వస్తున్నారు. తాము మంచి స్నేహితులమని అంతకు మించి ఏమీ లేదని చెప్పిన కూడా ఏదో ఒక వార్త పుట్టిస్తూనే ఉన్నారు. మరోవైపు 'ఆదిపురుష్' సినిమా హీరోయిన్ కృతి సనన్‌తో ప్రభాస్ ప్రేమలో ఉన్నాడని పుకార్లు వినిపించాయి. షూటింగ్‌లో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారిందని, త్వరలో పెళ్లి చేసుకోనున్నారని గుసగుసలు వినిపించాయి. కృతి సనన్‌తో ప్రేమ వ్యవహారం గురించి అన్‌స్టాపబుల్ షోకు ప్రభాస్ గెస్ట్‌గా వచ్చిన సమయంలో బాలయ్య ప్రభాస్‌ను నేరుగానే ప్రశ్నించాడు. బాలకృష్ణ ప్రశ్నలకు ప్రభాస్ సమాధానం దాటవేసిన వీడియోలు అప్పట్లో సోషల్ మీడియాలో చాలానే వైరల్ అయ్యాయి. ప్రభాస్ పెళ్లి గురించి చాలా ఏళ్ల నుంచి అభిమానులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. ప్రభాస్ పెళ్లి గురించి గత పదేళ్లుగా సినీ అభిమానుల్లో, మీడియాలో చర్చ జరుగుతూనే ఉంది. తాజాగా పెద్దమ్మ శ్యామలా దేవి ప్రభాస్ పెళ్లి గురించి క్లారిటీ ఇచ్చారు. మీడియాతో మాట్లాడిన ఆమె.. బయట అమ్మాయో, సినిమా అమ్మాయా అనేది తెలియదు కానీ, ప్రభాస్ పెళ్లి మాత్రం ఖచ్చితంగా జరుగుతుంది అని స్పష్టం చేసింది. దీంతో డార్లింగ్ ఫ్యాన్స్ తెగ సంబరపడిపోతున్నారు. కాగా, శ్రావణమాసం కావడంతో శ్యామలా దేవి తన కుటుంబ సభ్యులతో కలిసి ద్రాక్షారామంలోని భీమ లింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు చేసింది. పూజా కార్యక్రమాల అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభాస్ పెళ్లిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాదైన కావొచ్చు లేదంటే వచ్చే ఏడాది అయిన ప్రభాస్ పెళ్లి జరుగుతుందని ప్రభాస్ పెద్దమ్మ అన్నారు.

## విడాకుల రూమర్స్.. జీవితం ఎన్నో పాఠాలు నేర్పింది



హన్సిక మోత్వాని.. ఈ మధ్యకాలంలో ఎక్కువగా వార్తల్లో నిలుస్తున్న పేరు.. ఈ హీరోయిన్ భర్తతో విడాకులు తీసుకోబోతుంది అనే రూమర్స్ తో సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. అయితే అలాంటి హన్సిక తాజాగా తన సోషల్ మీడియా ఖాతాలో ఒక సంచలన పోస్ట్ పెట్టింది.అయితే విడాకుల వార్తలు వినిపిస్తున్న వేళ హన్సిక ఇలాంటి ఒక పోస్ట్ పెట్టడం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. మరి ఇంతకీ హన్సిక పెట్టిన ఆ పోస్ట్ లో ఏముంది అనేది ఇప్పుడు తెలుసుకుందాం. తాజాగా హన్సిక మోత్వాని బర్త్డే కావడంతో ఆమె తన అభిమానులు, సెలబ్రిటీలు, కుటుంబ సభ్యులు, ఫ్రెండ్స్ వీళ్ళందరి నుండి వచ్చిన విషెష్ కి రిప్లై ఇస్తూ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టింది. ఇక ఆ పోస్టులో ఏముందంటే.. "ఈ సంవత్సరం నా జీవితం నేను అడగకుండానే నాకు ఎన్నో పాఠాలు నేర్పింది. నాలో ఏదో తెలియని బలం ఉంది అనే విషయాన్ని కూడా బయట పెట్టింది. నా బర్త్ డే రోజున మీ అందరి శుభాకాంక్షలుతో నా హృదయం ఉప్పొంగిపోతోంది.. నా మనసు చాలా ప్రశాంతంగా ఉంది. ఎందుకంటే ఒక్కోసారి చిన్న చిన్న విషయాలు కూడా ఎక్కువ ఆనందాన్ని కలిగిస్తాయి..మీ అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు" అంటూ తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో ఒక ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టింది.అయితే విడాకుల రూమర్స్ వినిపిస్తున్న వేళ హన్సిక పెట్టిన ఏ చిన్న పోస్ట్ అయినా సరే అది క్షణాల్లో వైరల్ అవుతుంది. అలా తాజాగా హన్సిక తన బర్త్డేకి విషెస్ చెప్పిన వారి గురించి,అలాగే 2025 సంవత్సరం గురించి ఉద్దేశిస్తూ పెట్టిన ఈ పోస్ట్ కూడా వైరల్ గా మారింది. ముఖ్యంగా హన్సిక విడాకుల వార్తలు వినిపిస్తున్న వేళ ఈ సంవత్సరం నాకెన్నో పాఠాలు నేర్పింది అని పెట్టిన పోస్ట్ సోషల్ మీడియాలో చర్చకు దారి తీస్తోంది. మరి హన్సిక ఇప్పటికైనా తన విడాకుల వార్తలపై స్పందించి నిజమో కాదో చెబుతుందా? అనేది వేచి చూడాలి.

### కొత్తగా తల్లి అయిన వారికి తక్కువ పని

## గంటలుండాలి : విద్యాబాలన్



సినీ పరిశ్రమలో పని గంటలపై జరుగుతున్న చర్చ ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రముఖ నటి విద్యాబాలన్ ఈ అంశంపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. ముఖ్యంగా.. ఇటీవల నటి దీపికా పదుకొనే, దర్శకుడు సందీప్ రెడ్డి వంగాల మధ్య 'స్పిరిట్' సినిమా విషయంలో తలెత్తిన వివాదం నేపథ్యంలో, విద్యాబాలన్ చేసిన వ్యాఖ్యలు మరింత ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. తాజాగా 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో విద్యాబాలన్ మాట్లాడుతూ.. పరిశ్రమలో కొత్తగా తల్లి అయిన హీరోయిన్‌లకు లేదా ఇతర రంగాలలో చేసే ఆడవారికి సౌకర్యవంతమైన, తక్కువ పని గంటలు ఉండాల్సిన అవసరం ఎంతో ఉంది. దీనివలన తల్లి బిడ్డతో గడపడంతో పాటు తనను తాను మేనేజ్ చేసుకుంటుందని విద్యా చెప్పుకొచ్చింది. అలాగే ఇటీవల పరిశ్రమలో తక్కువ పనిగంటలు. అనుకూలమైన వర్కింగ్ అవర్స్ కావాలని కోరుతున్నారు. ఇది కూడా సరైనదే అని అనుకుంటున్నాను. అయితే నా విషయంలో నేను చేసే సినిమాలకు, ఎనిమిది గంటలు మాత్రమే షూట్ చేయలేము. నేను ఇప్పుడు తల్లిని కాదు కాబట్టి, నాకు 12 గంటల షిఫ్ట్ చేయడానికి అభ్యంతరం లేదు. ఇప్పుడు ప్రపంచంలో ఎక్కడ షూటింగ్ చేసిన నేను జాయిన్ అవుతానంటూ విద్యా ఇంటర్వ్యూలో తెలిపింది.

## రాంచరణ్ నయా ప్లాన్ అదిరిందంతే..




టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో పెద్ది సినిమా చేస్తున్నాడని తెలిసిందే. పాన్ ఇండియా రూరల్ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. కాగా పెద్ది సెట్స్‌పై ఉండగానే రాంచరణ్ నయా ప్లాన్‌కు సంబంధించిన న్యూస్ అభిమానుల్లో జోష్ నింపుతోంది. ఇంతకీ విషయమేంటంటే రాంచరణ్ ఇక బ్యాక్ టు బ్యాక్ సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా ప్లాన్ చేసుకున్నాడట. ఇందులో భాగంగానే కేజీఎఫ్, సలార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో సినిమా చేసే అవకాశాలున్నాయని వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్ లాంచ్ కంటే ముందు రాంచరణ్ చేతిలో చాలా సమయం ఉండనుండగా.. ఈ టైంలో పలువురు పాపులర్ డైరెక్టర్లతో కథా చర్చలు జరుపాలని నిర్ణయించుకున్నాడని ఫిలింనగర్ సర్కిల్‌లో న్యూస్ ఒకటి టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. అన్నీ అనుకున్నట్టు కుదిరితే రాంచరణ్ మరికొన్ని రోజుల్లో తన కొత్త ప్రాజెక్ట్‌పై ప్రకటన కూడా చేయబోతున్నాడని జోరుగా టాక్ నడుస్తోంది. రాంచరణ్ నటిస్తోన్న పెద్ది మార్చి 27న 2026న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీ విడుదలకు ముందే కొత్త సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తి చేయాలనుకుంటున్నాడట రాంచరణ్. మరి ఇదే నిజమైతే రాంచరణ్ పెద్ది సినిమా అప్‌డేట్స్‌తోపాటు రానున్న రోజుల్లో కొత్త సినిమాలకు సంబంధించిన విషయాలను కూడా షేర్ చేసుకోబోతున్నాడన్నమాట. ఇక రాంచరణ్ అభిమానులకు పండగేనన్నమాట. రాంచరణ్ రంగస్థలం తర్వాత సుకుమార్‌తో మరో సినిమాకు ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే.

## యాక్టింగ్‌లో ఆ ఇద్దరు మాస్టర్స్..!



షరతులచిట్టా విప్పి సందీప్‌రెడ్డి వంగా ఆగ్రహానికి గురై 'స్పిరిట్' అవకా శాన్ని చేజార్చుకున్న బాలీవుడ్ భామ దీపికా పదుకొనే.. రీసెంట్‌గా అల్లుఅర్జున్, అట్లీ సినిమాకు సైన్‌చేసింది. దాంతో ఒకచోట పోగొట్టుకున్న అవకాశం మరోచోట దక్కినట్టయ్యింది ఈ అందాలభామకు. 'కల్కి 2898ఏడీ'లో ప్రభాస్..అట్లీ సినిమాతో బన్నీ.. ప్రస్తుతానికి టాలీవుడ్‌కి చెందిన ఇద్దరు అగ్రహీరోలు కవర్ అయిపోయారు. అయితే.. దీపికా తీరు చూస్తుంటే వీరిద్దరితో ఆగేలా లేదు. టాలీవుడ్ అంతా కవర్ చేసేందుకు ప్రణాళికలే రచిస్తున్నట్టుంది ఈ బెంగళూరు భామ.రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో 'నేను టాలీవుడ్‌లో మహేష్, తారక్‌ల అభిమానిని. వారిద్దరూ నటనలో మాస్టర్స్. వారితో కలిసి నటించాలనుంది.' అంటూ పేర్కొన్నది. దీపికా నోటి వెంట మహేష్, తారక్‌ల ప్రస్తావన రావడం ప్రస్తుతం బాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. గతంలో టాలీవుడ్‌లో మీకెవరు తెలుసు? అనడిగితే 'మహేష్' అని అదోలా నవ్వుతూ.. మిగతా హీరోలెవరూ తెలీనట్టు ప్రవర్తించిన దీపిక.. ఇప్పుడు టాలీవుడ్ హీరోలకు భజన చేయడం చూసి.. 'మార్పు మంచిదే' అంటూ వెటకారంగా కామెంట్లు పెడుతున్నారు నెటిజన్లు.

## రష్మీ ఎందుకు ఇంత కఠిన నిర్ణయం తీసుకుంది



జబర్దస్త్ హాట్ యాంకర్ రష్మీ గౌతమ్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అందం, అభినయం ఉన్న ఈ భామ.. హీరోయిన్ మెటీరియల్ అయినా కూడా ఛాన్స్ లు మాత్రం దక్కడం లేదు. అయినా కూడా అడపాదడపా హీరోయిన్ గా కనిపిస్తూనే ఉంది. జబర్దస్త్ నుంచి వెండితెరకు వచ్చిన అనసూయ.. ప్రస్తుతం ఎంత బిజీగా మారిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కానీ, రష్మీ మాత్రం జబర్దస్త్ ను వదలకుండా యాంకర్ గా కొనసాగుతూనే సినిమాల్లో కూడా బిజీగా మారింది. ఇక నిత్యం రష్మీ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూనే ఉంటుంది. ముఖ్యంగా జంతు ప్రేమికురాలు అయినా రష్మీ.. వాటికి ఏదైనా అయితే మాత్రం అస్సలు తట్టుకోలేదు. వాటిని సంరక్షించాలని కోరుతూ ఉంటుంది. మూగ జీవాలు అంటే ఆమెకు ప్రాణం. అయితే ఈమధ్యనే రష్మీకి సర్జరీ జరిగిన విషయం తెల్సిందే. దానివలన ఆమె కొన్నిరోజులు వృత్తికి దూరమయ్యినట్లు కూడా తెలిపింది. అయితే తాజాగా రష్మీ మరో కఠిన నిర్ణయాన్ని తీసుకుంది. వృత్తితో పాటు సోషల్ మీడియాకు కూడా ఆమె ఒక నెలరోజులు దూరంగా ఉండనున్నట్లు తెలిపింది. 'హలో అందరికీ నెల రోజుల పాటు అవసరమైన డిజిటల్ డిటాక్స్ తీసుకుంటున్నాను. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా కొన్ని అవరోధాలను ఎదుర్కొంటున్నాను. నేను మీ అందరికీ మాట ఇస్తున్నాను. కచ్చితంగా నేను ధృడంగా తిరిగివస్తాను.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215